# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 7 జనవరి 2024 : పేజీలు 12


## పారదర్శక ఎన్నికల ప్రక్రియలో ప్రావీణ్య శిక్షకుల పాత్ర కీలకం

### - జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్



**కడప మేజర్‌న్యూస్:** పారదర్శక ఎన్నికల ప్రక్రియలో ప్రావీణ్య శిక్షకులు పాత్ర కీలకం మని జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ అన్నారు. శనివారం కడప కలెక్టరేట్లోని స్పందన మీటింగ్ సమావేశ మందిరంలో 2024 సాధారణ ఎన్నికలకు సంబంధించి అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా మాస్టర్ ట్రైనర్స్ కు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఏడు మంది చొప్పున ప్రావిణ్య శిక్షకులకు జిల్లాస్థాయి శిక్షకులచే మిగతా 2లో

## ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి

# భూమి పూజచేసిన ఎంపి



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలో వ్యవసాయ మార్కెట్ ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఎంతో పేరెన్నిక గల వ్యవసాయ మార్కెట్ వద్ద గల ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా పునర్నిర్మాణానికి సంబంధించి 80 లక్షల రూపాయలతో భక్తులకు వివిధ సౌకర్యాలు కల్పిస్తూ ఆధ్యాత్మిక శోభ సంతరించుకునే విధంగా నిర్మించబోతున్నటు వంటి పనులకు సంబంధించి ఎంపీ అవినాష్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో పురాతన మైనటువంటి మార్కెట్ యార్డ్ ఆంజనేయ స్వామి అభివృద్ధికి చర్యలు చేపట్టడం శుభసూచకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి, పాడా ఓయస్డి అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి దేవాదాయ శాఖ అధికారులు, కౌన్సిలర్ కిషోర్ కోడి, రమణ, షాహిదా మరియు ఇతర చైర్మన్లు, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వధించారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా

# ప్రజలకు మెరుగైన వైద్యం

### -జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్



**అన్నమయ్య బ్యూరో ,మేజర్ న్యూస్:** ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలో 50 పడకల నుంచి 100 పడకలకు పెంచిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యత నిస్తోందన్నారు. నేడు రాయచోటి పట్టణంలో 50 పడకలు ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని 100 పడకలకు పెంచి ప్రజల అన్ని జబ్బులకు ఇక్కడ వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు పెద్ద పెద్ద జబ్బులకు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం పొందవచ్చునన్నారు. దాదాపు 24.5 కోట రూపాయలతో నిర్మించిన ఈ ఆసుపత్రిలో మూడు అత్యాదునిక ఆపరేషన్ థియేటర్లు, 10 ఐసీయూ బెడ్లు, అనస్తియా వర్క్ స్టేషన్లు, విశాలమైన ఔట్ పేషెంట్ గదులు, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక్కడ ఈఎన్ టి విభాగాలు కూడా అందుబాటులోకి వచ్చాయని డాక్టర్ల కొరత లేకుండా 26 మంది వైద్యాధికారులు, 80 మంది వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. పేషెంట్లు ఇకనుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం పొందవచ్చునన్నారు. రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య వైద్యానికి అధిక నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే ఉద్దేశంతో ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి వైద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అన్నమయ్య నూతన జిల్లాలోని రాయచోటి పట్టణంలో అన్ని వసతులతో కూడిన వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మించుకోవడం ప్రతి ఒక్కరు ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. రాబోయే రోజులలో ఈ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి హైదరాబాద్, చెన్నై, వంటి సిటీలతో సమానంగా రాయచోటి ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం, మాట్లాడుతూ మిగతా 2లో



వివరాలు 3లో

## వైకాపా విధానాలతో ప్రజలకు అగచాట్లు

## స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డ్స్ లో వరుసగా రెండవ ఏడాది పులివెందుల మున్సిపాలిటీకి దక్కిన అవార్డు



వివరాలు 4లో



## సంజీవరాయస్వామి ఆలయాన్ని అద్భుతంగా నిర్మిస్తాం



## పాఠశాల వార్షిక తనిఖీ చేసిన ఎంఈఓ

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని పాత ములకలచెరువు ప్రాథమిక పాఠశాలలో శనివారం మండల విద్యాశాఖధికారి ఎన్. వెంకటరమణ పాఠశాల వార్షిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల అభ్యసన స్థాయి, వ్రాత నైపుణ్యం, గణితంలోని నాలుగు చతుర్విధ ప్రక్రియలలో ఎలా వున్నారో... ఉపాధ్యాయుల బోధన విధానం పరిశీలించి తగిన సూచనలు,సలహాలు అనంతరం రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు అందించే మధ్యాహ్నభోజనం పరిశీలించి, ఎంఈఓ విద్యార్థులతో కలిసి భోజనం తిని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ తో పాటు ప్యానెల్ ఉపాధ్యాయులుగా శ్రీరాములు, రాజా రెడ్డి, ఆనందరెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు నౌషాద్, రెడ్డెమ్మ పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడం దారుణం : డీసిసి ప్రధాన కార్యదర్శి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం అంగన్వాడీలపై ఎస్మాచట్టాన్ని ప్రయోగించడాన్ని డీసిసి ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి మనోహర్ బాబు ఖండించారు.ఈ సందర్భంగా శనివారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికివదిలి రాజకీయాల్లో నిమగ్నమయ్యారన్నారుఘాటుగా విమర్శించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ఎమ్మెల్యేల స్థానాలు మార్చినంత మాత్రాన గెలవటం అసాధ్యమన్నారు. ప్రజాతంత్ర వాదులంతా ప్రభుత్వ చర్యలను ఖండించాలని కోరుతున్నామని సోమిశెట్టి మనోహర్ బాబు పేర్కొన్నారు. ఈ మేరకు జీవో నంబర్ 2ను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది.దీనిపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగురుద్రరాజు ఆధ్వర్యంలో అంగన్వాడీలకు మద్దతుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ హైకోర్టులో తేల్చుకుంటాని సిద్ధంగా వుందని ప్రభుత్వ నియతృత్వ వైఖిరిని ప్రజల్లో తీసుకువెళుతామని ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డికి ఘాటుగా విమర్శించారు.

## ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీ..!

**- కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినిగం చేసుకోండి**



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** కేంద్ర ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీ చేశామని బిజెపి మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జి మాచనూరు సుబ్బారాయుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఎల్లారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం దువ్వూరు మండలంలోని కృష్ణం పల్లె, కాన గూడూరు గ్రామాలలో వికసిత్ భారత్, సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ఉన్నది ఉన్నట్లుగా చెప్పినందుకు ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఎల్లారెడ్డి , మైదుకూరు నియోజకవర్గం ఇన్చార్జి మాచనూరు సుబ్బరాయుడు, ఎంపిడిఓ జగదీశ్వర రెడ్డి,ఎపిఓ డాక్టర్ వసంతకుమార్, ఈవోఆర్డీ శివ ప్రసాద్,మైదుకూరు మండల అధ్యక్షుడు రామకృష్ణ, ఖాజీపేట మండల అధ్యక్షుడు పోతుల అజయ్ కుమార్, బిజెపి డ్రోన్ సిబంది పవన్ కుమార్, సురేష్ కుమార్,సచివాలయం సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ, వెలుగు సిసి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## స్మశాన భూమి కబ్జా

**రామాపురం, మేజర్‌న్యూస్:** కర్నూల్ -చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని అన్నమయ్య జిల్లా రామాపురం మండలం గువ్వలచెరువు గ్రామం సర్వేనెంబర్ 97లో 0-61 సెంట్లుభూమి స్మశానంలో(పట్టా భూమి) ఉంది. ఈ భూమిని ఆ గ్రామ వైసిపి సర్పంచ్ భర్త శివయ్య ఆయన అన్నదమ్ములు పేరుమీద స్మశానసలాన్ని రిజిస్టర్ చేసుకుని భూకబ్జా కు పాల్పడ్డారని శనివారం అదే స్మశాన స్థలంలోనే హిందూ ముస్లింలు ధర్నాచేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్మశానం భూమినీని గువ్వల చెరువు గ్రామం రెడ్డివారిపల్లికు చెందిన మదరాసు పట్టాభిరామయ్య. వారి వద్ద నుండి 13/ 05/1943 లో గువ్వల ముస్లిం గ్రామస్తులు అయిన మకాన్ నన్నేమియా. అబ్దుల్ రెహ్మాన్. ఫతే. అహ్మద్. తదితరులు కొన్నారు. అప్పుటి నుంచి ఇప్పటి వరకు గ్రామంలో ముస్లింలు మరణిస్తే దహన సంస్కాన రాలకు వాడుకుంటున్నారు. ఈ స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించారు. ఈ స్థలాన్ని ఇటీవల్ల 14/12/2023 లో డాక్యుమెంట్ నెంబర్ 4572/23లో ఆ గ్రామ సర్పంచ్ భర్త శివయ్య ఆయన ఆయన సోదరులు మాదరాసు సహదేవయ్య.మురళీకృష్ణ విజయ రాఘవులు మల్లికార్జున బండారు సుభాషిని పేర్లు పైన ఆ స్థలాన్ని రిజిస్టర్ చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మాజీ సర్పంచ్ ముబారక్. కో ఆప్షన్ జిలాని భాష. మాజీ ఫైరోజ్. అజాం. భాష. జమృత్.శంషిర్ .గంటా. మహబూబ్ బాషా. జాఫర్ ఖాన్. శ్రీనివాసులు.ఆర్ఎంపీ డాక్టర్ రమణ. నియంతుల్ల.సాబ్జాన్. ఖదీర్ .గౌస్ .హిందూ ముస్లింలు పాల్గొన్నారు.



## రూ.3,000 పెన్షన్ పంపిణీ చేసిన వాలంటీర్లు



**వేముల మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి వైయస్సార్ పెన్షన్ కానుకను విడతల వారీగా పెంచుతున్నటువంటి నేపథ్యంలో 2024 జనవరి 1వ తేదీ నుండి రూ.3,000 పెన్షన్ అమలలోకి వచ్చిన విషయం అందరికీ తెలిసిందే,అయితే ఈ పెన్షన్ పెంపు విధానాన్ని పెన్షన్ వారోత్సవాలను చేపట్టడంతో పులివెందుల నియోజకవర్గ పరిధిలోని వేముల మండలంలో ఈ పెన్షన్ వారోత్సవ కార్యక్రమాన్ని మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణలు అధ్వర్యంలో ముగించి అనంతరం మండల పరిధిలోని ప్రతి సచివాలయంకు సంబంధించినటువంటి వాలంటీర్లు వారి పరిధిలోని పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ ను అందజేయడం జరిగినది.అయితే లబ్ధిదారులైనటువంటి వితంతువులు,వృద్ధులకు రూ.3,000 నగదును వాలంటీర్లు అందించడంతో లబ్ధిదారులైనటువంటి అవ్వ,తాతలు ఎంతో ఖుషి గా ఉన్న పరిస్థితి.అయితే ప్రతి నెల ఒకటో తారీకున సూర్యోదయానికి ముందే అవ్వ,తాతలకు,ఒంటరి మహిళలకు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు,వికలాంగులకు మరియు తదితర పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ అందచేసేవారమని అయితే పెన్షన్ వారోత్సవాలలో భాగంగా మండలంలో వారోత్సవాలు పూర్తి అయిన తర్వాత ఈ పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని,ఈ విషయాన్ని పెన్షన్ లబ్ధిదారులకు జనవరి 1వ తేదీకి మునుపే తెలియజేశామని,ఊర్లో లేని పెన్షన్ లబ్ధిదారులకు 8వ తేదీలోపు పెన్షన్ పంపిణీ ఉంటుందన్న విషయాన్ని తెలియపరచి,అనంతరం 6వ అనగా శనివారం ఈ పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని వాలంటీర్లు పేర్కొన్నారు.

## వీఆర్ఏల సమస్యలపై ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల హామీ



అట్లూరు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 27 వేల మంది వీఆర్ఏలు పనిచేస్తున్నారని విఆర్ఎ లకు ఇచ్చిన మాట ప్రకారం వేతనాలు పెంచాలని. డి.ఎ. పెంపుదల చేసిన జీ.వో.ను విడుదల చేయాలని. ఎన్నో సంవత్సరాలుగా తాహాశీల్దార్ కార్యాలయాలనందు నామినీలుగా పనిచేస్తున్న వారిని వన్‌టైం సెటిల్మెంట్‌గా శాశ్వత ఉద్యోగులుగా పరిగణించాలని. 5 సంవత్సరాల సర్వీసు పూర్తిచేసిన వీఆర్ఏలకు వారి విద్యా అర్హతలకు అనుగుణంగా వీఆర్ఓ.అటెండర్,వాచ్ మెన్, డ్రైవర్లుగా. పదోన్నతులు కల్పించి ఆదుకోవాలని రాష్ట్రంలోని వీఆర్ఏలు అందరూ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని తమ సమస్యల పరిష్కారం అవుతాయని ఇచ్చిన మాట తప్పకుండా నిలబెట్టుకుంటారని ఎన్నో ఏళ్లుగా కళ్ళల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నారని వారి ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ని విజయవాడ తాడేపల్లి లోని వారి కార్యాలయం నందు ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం కలిసి సమస్యలు విన్నవించారు సమస్యలను విన్న సజ్జల రామకృష్ణారెడ్డి. త్వరలో సమస్యలను పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీసెస్ అసోసియేషన్ కడప జిల్లా ఉపాధ్యక్షులు నాగ దాసరి ఇమ్మానియేల్. గుంటూరు జిల్లా పి.వెంకటరత్నం. పశ్చిమ గోదావరి జిల్లా ఎ.గనేష్ కుమార్. ప్రకాశం జిల్లా వివేక్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం

**(మొదటి పేజీ తరువాయి)**జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.గతంలో పేదలు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకొని ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. నేడు ప్రతి మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని జబ్బులకు వైద్య సేవలు అందిస్తూ ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే వైద్య సేవలు అందిస్తున్నారు. అర్హులందరికీ కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేసి పెద్ద పెద్ద జబ్బులకు ఇతర ప్రాంతాలలో ఉచితంగా వైద్యం పొందే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. పేద ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రతి ఒక్కరు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన వివిధ వార్డులను పరిశీలించి అన్నమయ్య జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చే ప్రజలకు మెరుగైనవైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాషా, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బెఫారి అహ్మద్ ఖాన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఆసుపత్రి సూపరిండెంట్ డేవిడ్ సుకుమార్, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, వైద్యాధికారులు, నర్సులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శక ఎన్నికల ప్రక్రియలో ప్రావీణ్య శిక్షకుల పాత్ర కీలకం

**(మొదటి పేజీ తరువాయి)**శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 2024 సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 1941 పోలింగ్ స్టేషన్లో ఎన్నికల ప్రక్రియ జరగబోతుందన్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి జిల్లా వ్యాప్తంగా 58 మందిని మాస్టర్ ట్రైనర్స్ గా ఎన్నుకొని వారిని ఈ ఎలక్షన్ ప్రక్రియలో కీలక పాత్ర పోషించేలా భాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. పారదర్శక ఎన్నికలకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రావిణ్య శిక్షకులకు నాలుగు విషయాలపై పూర్తిగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగా పోలింగ్ సంబంధించి మరియు మోడల్ కండక్టు, ఐటీ రిలేటెడ్ అప్లికేషన్స్, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియకు సంబంధించి ఎన్నికల అధికారులకు కులంకుశంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి, సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి బ్రహ్మయ్య, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేష్ రెడ్డి, జిల్లా కల్పనాధికారి సురేష్ కుమార్, సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులు పక్కాగా ఉంటేనే రిజిస్ట్రేషన్

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్**



రికార్డులు పక్కాగా ఉంటేనే రిజిస్ట్రేషన్లు జరుగుతాయని అన్నమయ్య జిల్లా రాయ చోటిలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం లోని సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలుదారులు తమ రికార్డులను సక్రమంగా సరిచూసుకొని లావాదేవీలు సరిగా చూసుకుని అన్ని పక్కాగా ఉన్నప్పుడే తమ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పూర్తి అయిన డాక్యుమెంట్లను తమ కార్యాలయంలో అందజేసినట్లయితే తాము రిజిస్ట్రేషన్లు చేసి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా కొందరు దళారీల మాటలు విని అడ్డదారిలో వెళ్ళినట్లయితే తమ రిజిస్ట్రేషన్లు కూడా పెండింగ్ పడతాయని అలాంటి దళారులు మాటలు వినకూడదని ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా కార్యాలయ సిబ్బందిని సంప్రదించవచ్చని ఆయన అన్నారు. తెలియని విషయాలను కార్యాలయంలో సిబ్బందిని అడిగి తెలుసుకున్న తర్వాత పక్కాగా డాక్యుమెంట్లను తయారు చేసుకొని రావాలన్నారు.

## కూరగాయలకు వెళ్ళి తిరిగిరాని లోకానికి..!

**- జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం -మహిళ మృతి,ఒకరికి గాయాలు**



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** కూటి కోసం కోటి విద్యలు అన్నట్లు కూరగాయలు కొని అమ్ముకొనుటకు కూరగాయలు తీసుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మహబూబ్ బీ(74) అనే వృద్ధురాలు మృతి చెంది తిరిగి రాని లోకాలకు వెళ్ళింది. పోలీసుల వివరాలు ప్రకారం మండల పరిధిలోని ఇడమడక గ్రామానికి చెందిన మహబూబ్ బీ భర్త మహబూబ్ పీరా నిత్యం కూరగాయలు వ్యాపారం చేస్తూ ఉండేదన్నారు .దినసరి మాదిరిగానే శనివారం ఉదయం దువ్వూరు వద్దగల గోరి స్వామి దర్గా వద్ద కూరగాయలు తీసుకొని తిరిగి చాగలమర్రికి చెందిన వ్యక్తి టీవీఎస్ బైక్ లో ఇంటికి బయలుదేరారు. కడప -కర్నూలు జాతీయ రహదారిలోని ఇడమడక గ్రామ సమీపంలో కడప నుంచి నంద్యాల వైపు వెలుతున్న కారు టీవీఎస్ ను ఢీకొనడంతో మహబూబ్ బి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు .మోటార్ సైకిల్ నడుపుతున్న పుల్లయ్య కు గాయాలయ్యాయని, అతనిని వెంటనే స్థానికుల సహాయంతో చాగలమర్రిలోని హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహంను ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించామన్నారు. ఈ మెరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

## తమిళనాడు వ్యక్తి అరెస్టు : 8 దుంగలు స్వాధీనం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లె మండలంలో గాదెల ఫారెస్ట్ అటవీ శ్యామ్ కోన పరిసర ప్రాంతాల్లో, ఫారెస్ట్‌సిబ్బంది సమక్షంలో తమిళ నాడులో మిల్లుపురం, చిన్న సేలం జిల్లాకు చెందిన ఏలుమలై తండ్రి చిన్న పొన్ను( 42) 8 ఎర్ర చందనం దుంగలుతో పట్టుకున్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు.అనంతరం ఆ మద్దాయిని తిరుపతి కోర్టుకు తరలించారు.ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు యఫ్ఆర్ఒ, వై.రఘు నాథ్ రెడ్డి, గాదెల యఫ్‌యస్ఒ, యమ్.మహేష్ కుమార్, యఫ్‌బిఒ, బి.దేవేందర్ రెడ్డి, యఫ్‌బిఒ యమ్. నాగేశ్వర్ నాయక్ ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు నియోజకవర్గం ఖాజీపేట మండలంలోనిరావులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవన మరియు మినరల్ వాటర్ ప్లాంట్ నిప్రారంభించి అనంతర గ్రామంలోరాష్ట్ర ప్రభుత్వం పెంచిన 3000 రూపాయల పెన్షన్ ని పంపిణీ చేసినమైదుకూరు శాసనసభ్యులుశెట్టిపల్లె రఘురామిరెడ్డి, మైదుకూరు నియోజకవర్గ వై.యస్.ఆర్.సిపి సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహదరు.ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డికి ఘనంగా పూలమాలవేసి దుశ్యాలువాతో సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఖాజీపేటమండలఎంపీపీ,జడ్పీటీసీ, ఎంపీటీసీలు,సర్పంచ్ లు, ప్రభుత్వ సిబ్బంది మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్:** సిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.విష్ణు ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్ చొరవతో 42 మరియు 26వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా కార్యకర్తలు ఉత్సాహంగా చేరారు. ఈ సందర్భంగా విష్ణు ప్రితమ్ రెడ్డి 42వ డివిజన్ ఇన్చార్జిగా ఎస్ మహమ్మద్ సాదిక్ కు ఇన్చార్జ్ నియామక పత్రం అందజేస్తూ బాధ్యతలు అప్పగించారు. పి గోపి ని సిటీ ప్రెసిడెంట్, మెడికల్ అసోసియేషన్ విభాగం నుండి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో పని చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పిసిసి డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నరసింహులు, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, శివ, సిటీ మహిళ అధ్యక్షురాలు లావణ్య, లోకేశ్వరి, సులోచన, వెంకటసుబ్బమ్మ సంతోషమ్మ షేక్ మిన్హాస్, రహీం, వాసిం, శ్రావణ్ రఫీ ఖాజా జునైడ్ రవి సుశాంత్, భాషా,జాబి కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే ఎంతమందికి సహాయం చేశారో తెలిపాలి

**- వైస్ చైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే ఎంతమందికి సహాయం చేశారో తెలిపాలని వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్‌లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గతం నుండే జమీందారు కుటుంబం తమదని చెప్పే ఆయన ఎంతమందికి సహాయం చేశారో తెలిపాలన్నారు. ఇసుక మీద డబ్బు వసూలు చేస్తే పుల్లరి ఎలా అవుతుందని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ని ప్రశ్నించారు. ఇసుక పై ఒక గ్రామంలోని వారంతా కలిసి కమిటీ గా ఏర్పడి వసూలు చేసే డబ్బు పుల్లరి కాదని, పుల్లరి అంటే గ్రామంలో పంట పొలాలలో పంటను పూర్తిగా సేకరించిన తర్వాత గొర్రెల గ్రాసం కోసం యాదవులు చెల్లించే మొత్తాన్ని పుల్లరి అంటారని వివరించారు. ఇసుక వున్న నదీ పరివాహక ప్రాంతాల్లోని గ్రామాలన్నింటిలో ఇసుక కోసం, ఎర్రచందనం, టేకు లభ్యమయ్యే ప్రాంతాల్లో వాటి కోసం ఆ గ్రామాల్లో కమిటీ ఏర్పాటు చేసుకొని పుల్లరి వసూలు చేసి వాటిని వినియోగించుకుంటామని చెబితే ప్రభుత్వం ఊరుకోదన్నారు. ప్రొద్దుటూరు పరిధిలోనే ఇసుక లభ్యమయ్యే ప్రాంతాల్లో ఇలా పుల్లరి వసూలు చేస్తే మాజీ ఎమ్మెల్యే వరదనే స్వయంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసే వారని వివరించారు. ఎమ్మెల్యే రాచమల్లు బ్రతకలేక ప్రొద్దుటూరుకు వలస వచ్చారని ఆయన చెప్పడం అవాస్తవమని, కేవలం విద్యాభ్యాసం కోసమే ఎమ్మెల్యే రాచమల్లు, ఆయన సోదరీ, సోదరుడు అమ్మమ్మ ఊరైన ప్రొద్దుటూరు కు తమ ఇంటికి వచ్చారని వివరించారు. తాము గతం నుండి ఆస్తి పాస్తులు వున్నవారిమని, తాము తమ ఆడపడుచులను పేదవారి ఇంటికి పంపగలమా అని ప్రశ్నించారు. ఇకనైనా ఎమ్మెల్యే గురించి కానీ, తమ గురించి కానీ మాట్లాడే ముందు నిజానిజాలు తెలుసుకోవాలని తెలిపారు.

## వైసీపీతో ఆగిపోయిన అభివృద్ధిని టీడీపీ అధికారంలోకి వచ్చి పూర్తి చేస్తోంది : భూపేష్ రెడ్డి

**ముద్దనూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డి అన్నారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఆగి పోయిన అభివృద్ధి పనులన్నింటిని చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బడుగువారి పల్లె గ్రామంలో చేపట్టిన "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా ఆంజనేయ స్వామి, సీత రామ స్వాముల గుడిలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే ప్రభుత్వ పథకాల గురించి మహిళలలకు వివరించారు ,అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు, ఇంటి పన్ను, పెంచి పేద, మధ్యతరగతి వారికి ఇబ్బందులు గురిచేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో వలన రానున్న ఎన్నికల్లో మహిళలు సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా ,నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నడిపి ఓబులేసు, సుబ్బి రెడ్డి, సుబ్బారెడ్డి, బాబ్జి(గంగాధర్), ఓబులేసు,మహేష్, చిన్న ఓబులేసు, నాగేంద్ర, మల్లి , జనసేన పార్టీ, నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు ఎంతో అవసరం

**రామాపురం, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడం ఇప్పుడు ఎంతో అవసరం అని తెలుగుదేశం పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, రాజంపేట పార్లమెంట్ టిడిపిఅభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం లు అన్నారు. శనివారం వారు మండలంలోని కల్పనాయినీ చెరువు, నల్లగుట్టపల్లి, హసనాపురం గ్రామాలలో పర్యటించి అనారోగ్యాలతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి, హరినాథ్, సహదేవరెడ్డిలను పరామర్శించారు.అనంతరం కొండవాండ్లప ల్లెలోనీ సహదేవ రెడ్డిఇంటి వద్ద తెలుగుదేశం పార్టీ నేతలు మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో అభివృద్ధి ఎక్కడే గానీ జరగలేదు అని స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు,రాష్ట్ర సీఎంలు వాళ్ళు అభివృద్ధి చెందడం కోసం పని చేశారు అని రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేయలేదు అని,రాష్ట్ర అభివృద్ధిని గాలికివదిలేశారు అని ధ్వజంఎత్తారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో పరుగు పెట్టాలంటే మనం అందరం కలసి 2024 లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని చేసుకోవడం కోసం అహర్నిశలు కృషి చేయాలని అన్నారు.





## వైకాపా విధానాలతో ప్రజలకు అగచాట్లు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అధికార వైకాపా విధానాలను ఎండగట్టడానికే రా కదలి రా పేరుతో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను శ్రీకారం చుట్టిందని మదనపల్లి నియోజకవర్గ మీడియా కో-ఆర్డినేటర్ యర్రబల్లి వెంకటరమణా రెడ్డి పేర్కొన్నారు.శనివారం మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మదనపల్లి మాజీ శాసనసభ్యులు,నియోజకవర్గం ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులతోపాటు యర్రబల్లి వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అరచకపాలననకు స్వస్తి పలికేందుకు,తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రజల మంచిని కోరుతూ, ప్రజలతో మమేకమై పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు.ఇందులో భాగంగా రా కదలి రా అంటూ జిల్లాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేయడం మరియు బీసీలకు జగన్ చేస్తున్న అన్యాయాన్ని వివరిస్తూ జయహో బీసీ అనే కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీతయ్య,ప్రభాకర్,మల్లికార్జున,శ్రీనివాసులు,దర్గా,సికిందర్,దాదు,బావాజాన్,అయూబ్,రవేష్,మోహన,రాజారెడ్డి,బాలకృష్ణ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

**-చంద్ర కాలనీలో విషాదం**

**మదనపల్లి మేజర్ న్యూస్ :**కుటుంబ కలహాలతో ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకుని మృతి చెందిన విషాదకర సంఘటన మదనపల్లి చంద్ర కాలనీలో శనివారం జరిగింది. టూ టౌన్ పోలీసుల కథనం మేరకు.. మదనపల్లి చంద్ర కాలనీలో కాపురం ఉంటున్న వెంకటరమణ భార్య దీపిక (24) కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది జీవితంపై విరక్తిచెందింది. జీవితంపై విరక్తి చెందిన ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించడంతో వారు వెంటనే బాదితురాలని చికిత్స కోసం స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు దీపిక కు మెరుగైన వైద్యం అందించినప్పటికీ ఆరోగ్యం కుదుటపడక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూసింది. అయితే దీపికకు గత ఏడేళ్లుగా పిల్లలు లేకపోవడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుందా.. లేక భర్తతో గొడవ కారణంగా మనస్థాపం చెంది ఉరి వేసుకుందా అన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. దీపిక మృతితో స్థానిక చంద్ర కాలనీలో విషాదం నేలకుంది. ఘటనపై రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు.



# పట్రా కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## -ఎంపీని కలసిన పట్రా సంక్షేమ సంఘం నాయకులు



**పులివెందుల మేజర్ న్యూస్:** పట్రా కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి అని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డినీ వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,పట్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ శనివారం ఉదయం పులివెందుల లోని స్థానిక యస్సియస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎంపీవైఎస్ అవినాష్ రెడ్డిని కలిసి విన్నవించారు.నవంబర్ 10 న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించము అని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాము అని హామీ ఇచ్చారు అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల జనాభా కలిగి ఉన్నాం అని కానీ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయ లేదు అని, కావున ఇప్పుడు అయిన ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి అని కోరారు. చట్ట సభల్లో తమ కులం కి అవకాశం కల్పించాలి అని కోరారు,అలాగే తమ కులం జనాభా ఎక్కువ ఉన్న చోట కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయాలి అని కోరారు .అందుకు స్పందించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తొందరలో విజయవాడలో సీఎం క్యాంప్ కార్యాలయంలో పట్రా కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్‌పై చర్చించి కార్పొరేషన్ ఏర్పాటు కు తమ వంతు కృషి చేస్తనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తో తప్పకుండా చర్చించి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం అని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డిఅన్నారు.ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుపై సానుకూలంగా స్పందించడంతో వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,పట్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్‌తో పాటు పట్రా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దపోతుల హనుమంతు రాయుడు,గౌరవ అధ్యక్షులు చిన్న ఆంజనేయులు,అలాగే రాష్ట్ర పట్రా కులస్థులు,పులివెందుల ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డ్స్ లో వరుసగా రెండవ ఏడాది పులివెందుల మున్సిపాలిటీకి దక్కిన అవార్డు



**పులివెందుల మేజర్ న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల్లో భాగంగా జాతీయ స్థాయి లో ఉన్న లక్షల్లోపు జనాభా గల మున్సిపాలిటీ స్థాయి లో పులివెందుల మున్సిపాలిటీకి వరుసగా రెండవ ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ అవార్డ్ దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ వరప్రసాద్ మరియు కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ పులివెందుల ప్రజలకు మౌలిక సదుపాయాలు విశాలమైన రోడ్లు డ్రైనేజీ సౌకర్యం ఆట స్థలాలు పార్కులు , పరిశుభ్రత విషయం లో అవార్డ్ దక్కడం గర్వకారణం గా ఉన్నదని, ఇలాంటి ఎన్నో వినూత్నమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి , ఎంపి అవినాష్ రెడ్డి కృషి మరువలేనిది అని, పులివెందులను పరిశుభ్రంగా ఉంచడంలో తోడ్పడిన పులివెందుల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసి, ఈ అవార్డ్ రావడానికి కృషి చేసిన పారిశుధ్య సిబ్బంది కి, ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. భవిష్యత్ లో పులివెందుల కి జాతీయ స్థాయి లో మరెన్నో అవార్డ్ లు వస్తాయని, పులివెందుల నగరాన్ని ప్రపంచ స్థాయి లోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని తెలియచేశారు.

# కొత్తపల్లి పంచాయతీలో ఖోఖో పోటీలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం కొత్తపల్లి పంచాయతీ ఖాదరాబాద్ ఉన్నత పాఠశాల నందు ఖోఖో పోటీలు నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని 5 సచివాలయాల విద్యార్థులు పోటీలలో తలపడగా, చివరకు కే5 సచివాలయ విద్యార్థినిలు కోకో పోటీలలో గెలుపొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సావిత్రమ్మ, ఎంపీడీవో, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాలలోని ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.







# సంజీవరాయస్వామి ఆలయాన్ని అద్భుతంగా నిర్మిస్తాం

## -భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రాచమల్లు

**రాజుపాళెం మేజర్ న్యూస్:** చరిత్ర ఆధారంగా సాక్షాత్తు సంజీవరాయ స్వామి నడిచిన నేల వెల్లాల పుణ్యక్షేత్రమని అటువంటి మహానుభావుని ఆలయ పునః నిర్మాణం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు శనివారం రాజుపాళెం మండలం వెల్లాల పుణ్యక్షేత్రంలో సంజీవరాయ స్వామి ఆలయ పునఃనిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు భూమి పూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు ఆలయ పునర్నిర్మాణానికి దేవదాయ శాఖ కామన్ గుడ్ ఫండ్ కాంట్రిబ్యూషన్ తో కలిపి 3.55 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది ముందుగా ఆలయ అర్చకులు మేళ తాళాలు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే కు స్వాగతం పలికి సంజీవరాయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రమిపీ శిథిలావస్థకు చేరుకుంటున్నా ఈ ఆలయం భగవంతుని సంకల్పంతో పునర్నిర్మాణం చేస్తున్నామన్నారు ఈ ప్రాంతంలో ఎక్కడ లేనివిధంగా ఆలయ నిర్మాణం జరగబోతుందన్నారు గతంలో ప్రొద్దుటూరు పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి సంజీవరాయస్వామి ఆలయం పునర్నిర్మాణం చేయాలని చెప్పడం జరిగిందన్నారు జగనన్న నిధులు మంజూరుకు హామీ ఇచ్చారన్నారు. ఆ మేరకు స్వయంగా తామే ఆలయ పునఃనిర్మాణానికి సంబంధించి అంచనాలు సంబంధించిన దస్త్రం ఆమోదం అయ్యేటట్లుగా ప్రయత్నం చేశామన్నారు. ఈ ఆలయ నిర్మాణానికి అన్ని సక్రమంగా పనులు జరిగాయని టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయి శ్రీ సంజీవరాయ స్వామి ఆలయ పునఃనిర్మాణం చేసేందుకు మార్గం సుగమం అయింది అన్నారు. బాలాలయం చేసి వీలైనంత తొందరగా పనులు జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి సతీమణి రమాదేవి సంజీవరాయ స్వామికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు మహిళలు వైసిపి నాయకులు కార్యకర్తలకు ఎమ్మెల్యే రాచమల్లు ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణమండపంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి జెడ్పిటిసి సభ్యురాలు జీరెడ్డి అంజని కుమారి, ఎంపీపీ సాత్రి సలోమి, వైసీపీ మండల అధ్యక్షులు గుద్దేటి రాజారాంరెడ్డి, ఆలయ చైర్మన్ కానాల విజయలక్ష్మి ఈవో బి.వి. నరసయ్య ,ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్, సచివాలయం కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి, గోపల్లె సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మండల వైసీపీ నాయకులు కానాల బలరామిరెడ్డి, ముడియం గౌతంరెడ్డి మధుసూదన్ రెడ్డి, శివశంకర్ రెడ్డి జ్ఞానానందం తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల-కడప డెమో రైలు రేణిగుంట వరకు పొడగింపు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** నంద్యాల - కడప డెమో రైలు జనవరి 6 నుంచి రేణిగుంట వరకు పొడిగించారని స్థానిక బిజెపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ ద్వారా నంద్యాల నుంచి కడపకు వెళ్లేటువంటి డెమో రైలు 6 జనవరి నుంచి రేణిగుంట వరకు పొదిగించిన సందర్భంగా ప్రొద్దుటూరు వాసి, బిజెపి జాతీయ కార్యదర్శి వై సత్య కుమార్ కేంద్ర రైల్వే మినిస్టర్ అశ్విన్ వైష్ణవ్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ద్వారా ఈ విషయం గురించి చర్చించగా శనివారం నుంచి కడపవరకే తిరిగేరైలు రేణిగుంటవరకు పొడిగించారని వివరించారు. ఈ సందర్భంగా దీనికి సహకరించిన కేంద్ర రైల్వే మినిస్టర్ మరియు పర్యాటక శాఖ మంత్రి,భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి వై సత్య కుమార్‌కి ప్రొద్దుటూరు ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ నందు డెమో రైలు రాగానే రైలు నందు ఉన్న లోకో పైలట్ కి మరియు రైలు ప్రయాణికులకు స్వీట్లు పంచి శుభవార్త తెలిపారు. అలాగే రైల్వే సిబ్బందికి కూడా స్వీట్లు పంచారు.ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు వై నరేష్ కుమార్, పర్లపాడు గౌరీ శంకర్, చలపతిరావు మరియు పట్టణ అధ్యక్షుడు వంకధార నరేంద్రరావు, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు చెన్నమోహన్, రాగాల రమణయ్య, చిన్న, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# క్రీడా సామాగ్రి వితరణ

**వీరబల్లి మేజర్ న్యూస్:**క్రీడలను ప్రోత్సహించి యువతకు చేయూత నివ్వాలని పారిశ్రామికవేత్త సిరిగిరి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పురస్కరించుకుని జరుగుతున్న రామ కృష్ణారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నీలో ఆడుతున్న సాఫ్ట్వేర్ జట్టుకు శనివారం 50 వేల రూపాయలు విలువ చేసే క్రీడా సామగ్రి, క్రీడా దుస్తులు ను స్థానిక ఎస్డీకేఆర్ డిగ్రీ కళాశాలలో మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ సిరిగిరి కుళాయి రెడ్డి చేతుల మీదుగా అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడా కారులగా ఎదిగి నియోజకవర్గ స్థాయిలో వన్నె తెవ్వాలన్నారు. యువత ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు తప్పనిసరి అన్నారు. విఆర్డీఎస్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించినపుడే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. యువ క్రీడా కారులను ప్రోత్సహిస్తున్న శ్రీనివాసులు రెడ్డి కృషి అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, సోమవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

# డివైడర్ నందు పూలమొక్కలును నాటుతున్న ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో సాయంత్రం డివైడర్ సుందరీకరణలో భాగంగా టోల్గేట్ అల్లూరి సీతారామరాజు విగ్రహం నుండి బస్టాండ్ వరకు రక రకాల పూలమొక్కలను ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు డివైడర్ నందు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, ఎంపీటీసీ పందేటి జనార్ధన్ రాజు, పట్టణ కన్వీనర్ రమేష్, తొండం రాజేంద్ర, బాబు, చంగల్ రాయుడు వైసీపీ నాయకులు కార్యకర్తలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్పస్వామి నూతన ఆలయ నిర్మాణానికి రూ15లక్షల విరాళం

వైసిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యువజన నాయకులు రాచమల్లు రవిశంకర్ రెడ్డి - ఎంపి వై.ఎస్.అవినాష్ రెడ్డి



**మైదుకూరు మేజర్ న్యూస్ :** అయ్యప్ప స్వామి నూతన ఆలయ నిర్మాణానికి రూ15లక్షల విరాళం ఇచ్చిన రాచమల్లు రవిశంకర్ రెడ్డి వైసిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యువజన నాయకులు అందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన పార్లమెంటు సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి చేతుల మీదుగా మైదుకూరు పట్టణంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయ నిర్మాణానికై రూ 15,00,000/ - (అక్షరాలా పదిహేను లక్షల రూపాయలు ) చెక్ రూపంలో ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులకు అందజేసిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యువజన నాయకులు రాచమల్లు రవిశంకర్ రెడ్డి ఆలయానికి విరాళం సమర్పించారు. అంతేగాక సమ సమాజంలో తనదైన శైలిలో ఎంతోమందికి దానధర్మాలు చేస్తూ అందరి అభినందనలు పొందుతూ వైసిపి నాయకుడిగా మైదుకూరు ప్రజల అభిమానాన్ని పొందుతూ సేవ,ధార్మిక, సహాయ కార్యక్రమాల విషయంలో సంప్రదించిన ప్రతి ఒక్కరికీ తగు సహాయ సహకారములు అందిస్తున్న రాచమల్లు రవిశంకర్ రెడ్డి పట్ల మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్త పరుస్తూ తమ అభినందనలు, కృత్ఞతలు తెలియ జేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా వచ్చిన పార్లమెంట్ సభ్యులు వై.ఎస్.అవినాష్ రెడ్డి, రాచమల్లు రవిశంకర్ రెడ్డి చేపడుతున్న ప్రతి సేవా, సహాయ కార్యక్రమాలను ఈ సంద ర్భముగా గుర్తు చేస్తూ కార్యక్రమ సమయంలో రాచమల్లు రవి శంకర్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు దృశ్యా లువతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# బంగారు ప్రమాణాలపై అవగాహన కలిగి ఉండాలి

అర్థ పరిజ్ఞానంతో అనేక అనర్థాలు - స్వర్ణకార వ్యాపార అధ్యక్షుడు పట్టాభిరామయ్య



**పులివెందుల మేజర్ న్యూస్ :** బంగారు పరిశీలన ప్రమాణ పరిజ్ఞానం కలవారిని బ్యాంకర్లు అప్రైజర్లుగా నియమించుకోవాలని అర్థ పరిజ్ఞానంతో అనేక అనర్థాలు కలవనిబంగారు అంగళ్ళ సంఘ అధ్యక్షుడు పట్టాభి రామయ్య, ఉపాధ్యక్షుడు దక్షిణామూర్తి, సెక్రటరీ రామ్మోహన్, రమణ, నవీను, అమర్, లు అన్నారు. శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్యాంకర్లు రైతులు, కస్టమర్లు, పెట్టే బంగారాన్ని తనిఖీ చేసే అప్రైజర్లను పూర్తి అవగాహన కలిగిన వారిని నియమించుకోవాలని, ఒరిజినల్ బంగారు కూడా ఇత్తలి బంగారని అప్రైజర్ చెప్పడంతో ఒక ఖాతాదారుని తక్షణమే డబ్బు కట్టాలని బ్యాంకర్ల ఆదేశించిన సంఘటనలు చోటు చేసుకోవడంతో వెలుగులోకి వచ్చిన ఉదంతాలపై వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా అదే బంగారాన్ని బ్యాంకులో తనక పెడితే డబ్బులు ఇచ్చిన బ్యాంకర్లు ఆడిట్ సమయంలో అప్రైజర్ ఇది సరిగా లేదు బంగారం అని చెప్పడంతో ఖాతాదారుని బ్యాంకర్లు ఇబ్బంది పెట్టే డబ్బు కట్టించుకోవడం ఏమిటని వారుప్రశ్నించారు. ఆ ఖాతాదారుడు బంగారం అంగడి యజమానిని నిలదీయడంతో వెంటనే బ్యాంకు వద్దకు వెళ్లి ఇది సరైన బంగారు అని చెప్పి అక్కడ బంగారు పరీక్షలు నిర్వహించి ఒరిజినల్ బంగారని నిరూపించు కోవడం జరిగిందన్నారు. అప్రైజర్ చేసిన తప్పుకు బంగారు అంగళ్ళ యజమానులకు, బ్యాంకర్లకు చెడ్డ పేరు వస్తుందని వారన్నారు. బ్యాంకర్లుఅప్రైజర్లను పూర్తి పని తెలిసిన వారిని పెట్టుకోవాలని, సగం సగం పని వచ్చే వారిని నియమించుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా బ్యాంకులో పనిచేసే అప్రైజర్లు యూనియన్ వద్ద నియామక పత్రం తీసుకొని రావాలని బ్యాంకర్లు అప్రైజర్లకు తెలియజేయాలని వారు సూచించారు. అప్రైజర్లు చేసే అసమర్థతకు అటు రైతులు, ఇటు వ్యాపారస్తులకు చెడ్డపేరు వస్తుందని వారన్నారు.

# గ్రామీణ ఆణిముత్యాలను దేశానికి అందిస్తాం

- వైకాపా మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి - గ్రామస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు క్రీడాసామాగ్రి కిట్లు పంపిణీ



**వేంపల్లె మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసి దేశానికి అందించాలనే గొప్ప సంకల్పంతో సిఎం జగన్ ఆడుదాం-ఆంధ్ర క్రీడాపోటీలు ప్రారంభిం చారన్నారు. శనివారం స్థానిక జడ్పీ క్రీడా మైదా నంలో గ్రామస్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకా రులకు క్రీడాసామాగ్రి కిట్లు పంపిణీచేశారు.అనంతరంఆయన మాట్లాడుతూ 15 ఏళ్లు పైబడిన వారిని క్రీడల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా శారీరక, మానసికదృఢత్వం, ఆనందాన్ని సొంతం చేసుకోవడం, క్రీడా సంస్కృతి విస్తృతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభిం చినట్లు చెప్పారు. గ్రామీణస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ దశల్లో క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. గ్రామాల్లోని ఆణిముత్యాలను గుర్తించి సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రసిద్ధిగాంచిన వివిధ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సచివాలయస్థాయి నుంచి క్రీడా సామాగ్రి కిట్లు పంపిణీ చేస్తున్నామని, సచివాలయ స్థాయి, మండలస్థాయి నుంచి గెలిచిన వారికి నియోజకవర్గ స్థాయిలో ఆడేందుకు ప్రొఫెషనల్ కిట్లు పంపిణీజరుగుతుందన్నారు.వీటిని సద్వినియోగంచేసుకొంటూ.. తమప్రతిభను చూపాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎన్.లక్ష్మిగా యిత్రీ, వైస్ ఎంపిపి బాబాషరీఫ్, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి,ఎంపిడిఓదివిజసంపతి,ఇఓపిఆర్డి మల్లికార్జునరెడ్డి,హెచ్ఎంశివమునెమ్మ,పీడీ రాజశేఖర్,ఎంపిటిసిలుకటిక చంద్రశేఖర్, మణి గోపాల్ రెడ్డి, రాజ్ కుమార్, హబిబుల్లా, కొండయ్య, పఠాన్ రహంతుల్లా,బ్రహ్మయ్య, వార్డుసభ్యులు నరసింహగౌడ్, గణేష్, బికారి, బాబయ్య, సునీల్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 14వ వార్డులో పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ

- జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీకి కట్టుబడి ప్రతిష్టాత్మకంగా అవ్వతాతలకు జనవరి నెల నుండి ఇస్తున్న 3వేల రూపాయలు పెన్షన్ కానుకను మదనపల్లి పట్టణం 14వ వార్డు నందు శనివారం ఉదయం నుంచే అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా పంపిణి చేశారు.ఈ నెల పెన్షన్ పంపిణి ఆలస్యం కావడంతో లబ్ధిదారులకు త్వరగా ఇవ్వాలని వేకువజాము నుండే 14వ వార్డులో వాలంటీర్లు సహాయంతో స్వయంగా పర్యవేక్షిస్తూ పెన్షన్లు పంపిణీ చేశారు. అదేవిధంగానూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్ఆర్సీపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమేన న్నారు. అంతేకాకుండా గతంలో అర్హత ఉండి ఎవరికైనా రాని పక్షంలో తిరిగి వారికి అంద జేస్తున్న ఘనత ఈప్రభుత్వానికిదక్కిందన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అవ్వతాతలకు మూడు వేలరూపాయలుపెన్షన్అందించితన విశ్వసనీయతనుచాటుకున్నఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వెల్లడించారు.కావున లబ్ధిదారులందరూ రానున్న ఎన్నికల్లో తిరిగి వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి అండగా నిలిచి ముఖ్యమంత్రిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రమాదేవి,మెడికల్ స్టోర్ సత్య నారాయణ మరియు వార్డు ప్రజలు,వాలంటీర్లు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రాధాకృష్ణ సిల్క్స్ అండ్ టెక్స్‌టైల్స్ ప్రారంభం

- రూ.2 వేలకు వస్త్రాలు కొన్న వారికి 2 గ్రాముల వెండి నాణెం ఉచితం



**మదనపల్లె,మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం,నీరుగట్టువారి పల్లెలో అతిపెద్ద వస్త్ర ప్రపంచమైన రాధాకృష్ణ సిల్క్స్ అండ్ టెక్స్ టైల్స్ శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది.ఇందులో భాగంగా దుకాణ యజమానులు ఉప్పు రామచంద్ర,ఉప్పు శ్రీనివాసులు,ఉప్పు గంగాధర్,ఉప్పు సురేష్ మరియు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలి రోజు ప్రజలు వస్త్రాలు కొనుగోలు చేయడానికి పెద్దఎత్తున తరలిరావడంతో షోరూం కిటలాడింది.ఈ సందర్భంగా ఉప్పు రామచంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం రాధాకృష్ణ టెక్స్ టైల్స్ నాలుగు అంతస్తులలో వివిధ రకాల డిజైన్ వస్త్రాలతో రూపొందించ బడిందన్నారు. పిల్లలకు, పెద్దలకు, యువతి, యువకులకు అన్ని రకాల వారికి సరసమైన ధరలకే వస్త్రాలు విక్రయించడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా పెళ్లి పట్టు చీరలు మా ప్రత్యేకత అన్నారు.ఇకపోతే ప్రారంభ ఆఫర్ కింద రూ.2 వేలకుపైన వస్త్రాలు కొన్న వారికి రెండు గ్రాముల వెండి నాణెం ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.ఈ ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే పరిమితమన్నారు .అదే విధంగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అనేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా రాధాకృష్ణ సిల్క్స్ అండ్ టెక్స్ టైల్స్ అభివృద్ధికి సంపూర్ణ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఫోటోగ్రఫీలో మెలకువలతో కూడిన శిక్షణ

ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం భాష..



**కడప మేజర్‌న్యూస్ :** ఫోటోగ్రఫీలో మెలకువలతో కూడిన శిక్షణతో పాటు విద్యార్థినిలకు మంచి నైపుణ్యం కల్పిస్తామని కోటిరెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం భాష అన్నారు. శనివారం ఫోటోగ్రఫీ సర్టిఫికెట్ కోర్సుశిక్షణకార్యక్రమంలో భాగంగా రిసోర్స్ పర్సన్ హరివనం విద్యార్థినిలకు వివిధరకాలైనమెలకువలుథియరీప్రాక్టికల్స్‌శిక్షణ తరగతులను నిర్వహించారు. కెమెరాసెట్టింగ్స్‌కలర్‌ఫుల్‌గాచిత్రాలు తీసేందుకు లైటింగ్ ఎలా పెంచుకోవాలి మొదలైనఅంశాలను వివరించారు .ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ విజయలక్ష్మి దేవి డాక్టర్ గురు మోహన్ రెడ్డి విద్యార్థినిలు పాల్గొన్నారు..

## అంగన్వాడిలపై ఎస్మా ప్రయోగం దుర్మార్గం

- డాక్టర్ ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** అంగన్వాడీలపై జగన్ ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడందుర్మార్గమని,ప్రభుత్వ నియంతృత్వ పోకడకు పరాకాష్ట అని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మెన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి విరుచుకుపడ్డారు. శనివారం వేంపల్లెలో మీడియాసమావేశంలోఆయన మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థ మహోన్నతమైనదనీ, కాంగ్రెస్ మానస పుత్రిక అన్నారు. అంగన్వాడీ కార్య కర్తలు తల్లిగా, టీచర్‌గా, నర్సుగా, డాక్టరుగా బహుముఖ పాత్రలు పోషిస్తూ.. సేవలు చేస్తున్నారన్నారు. కానీ ప్రభుత్వం వారికిస్తున్న గౌరవవేతనం నెలకు రూ.7 వేలు, టీచర్లకు రూ. 11.500 లు చాలా స్వల్పం అన్నారు. తమకు కనీస గౌరవవేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని, సుప్రీమ్ కోర్టు ఉత్తర్వుల ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని గత 26 రోజులుగా గాంధేయ పద్ధతిలో నిరసన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంశోచనీయమన్నారు.గోరుచుట్టుమీదరోకటి పోటులా అంగన్వాడిల మీదఎస్మాచట్టంప్రయోగించడంనియంతృత్వపోకడకు పరాకాష్టఅని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, చర్చల ద్వారా అంగన్వాడిలన్యాయమైనడిమాండ్‌లనుపరిష్కరించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. లేకుంటే రాబోవు ఎన్నికల్లో అంగన్వాడీ మహిళల కన్నీటి వరదల్లో వైకాపా ప్రభుత్వం కొట్టుకుపోవడం తథ్యమని తులసి హెచ్చరించారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న డిఎస్పి కేశప్ప

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను మదనపల్లి డిఎస్పి కేశప్ప శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే వారిపై ఉపేక్షించేది లేదని నివారణకు ఉక్కు పాదం మోపుతామని తెలిపారు. అనంతరం స్టేషన్ రికార్డులను, కేసుల పరిష్కార విధానంపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో ఈమధ్య పోలీసులు చేపట్టిన నాటు సారా, జూద గృహాలపై దాడులు, కేసుల పరిష్కారం పై చూపిన చొరవపై ఎస్సై లోకేష్ రెడ్డి తో పాటు సిబ్బందిని ప్రశంసించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో సంక్రాంతి సందర్భంగా మారుమూల గ్రామాలలో కోడి పందాలు, జూదాల నిర్వహణ, నాటు సారా తయారీ, కర్ణాటక అక్రమ మద్యం అమ్మకాలపై నిషేధం ఉందన్నారు. ఎక్కడైనా ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో పాత నేరస్తులు, పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారిని బైండోవర్ చేసి వారిపై నిఘా ఉంచామన్నారు. ఎన్నికలు సజావుగా జరగడానికి మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో ప్రజల్లో చైతన్యం తెచ్చి అసాంఘిక కార్యక్రమాల కు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్సై లోకేష్ రెడ్డి, ఏఎస్ఐ రెడ్డప్ప నాయక్, హెడ్ కానిస్టేబుళ్లు శంకర, రవి నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# శాశ్వత నిత్యాన్న పదానకి విరాళం



**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రములో శనివారంశాశ్వత నిత్యాన్నదాన పథకానికి వేంపల్లి వాస్తవ్యులు కీ.శే.నేతిగురుమూర్తి జ్ఞాపకార్థం వీరి ధర్మపత్ని మునెమ్మ కుటుంబ సభ్యులు 50,116రూపాయలు విరాళం అందజేశారు. దర్శనానికి వచ్చిన భక్తులనుండి మరో 70,000 లతో కలిపి మొత్తం 1,20,000 రూపాయలు వచ్చింది. వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, వేద ఆశీర్వచనం అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కాపు వీధిలో బాబు-షూరిటీ భవిష్యత్తు-గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న బొజ్జ రోషన్న

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని ఒకటో వార్డు కాపువీధి 49వ బూతులో బాబు-షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అభ్యర్థి బొజ్జ రోషన్న పాల్గొన్నారు. ఒకటో వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తే చేసే కార్యక్రమాల గురించి సంక్షేమ పథకాల గురించి బొజ్జ రోషన్న వివరించడం జరిగింది. ప్రజలు 2024 లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ హుస్సేన్, సీతా వెంకటసుబ్బయ్య, మండల తెలుగు యువత అధ్యక్షుడు సీతా బాలాజీ, మహబూబ్ భాష, కరిముల్లా, మొగల్ చిన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎంబీఏ విద్యార్థులకు పుష్కలమైన ఉద్యోగావకాశాలు

## - మిట్స్ కళాశాలలో అవగాహన కార్యక్రమం




**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ వారు కెరీర్ ఆపేర్చునిటీస్ ఇన్ మేనేజ్మెంట్ అనే అంశంపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్సు పర్సన్స్ గా బెంగళూరులోనిహెచ్ఎస్ బిసి బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ కె.ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఏం.బి.ఏ విద్యార్థులకు వారి స్పెషలైజషన్లు ఎంతోముఖ్యమని,వాటిలో హెచ్.ఆర్, మార్కెట్టింగ్,డేటాఅనలిటిక్స్ ఫైనాన్స్ లపై ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం మేనేజ్మెంట్‌కోర్సులవిద్యార్థులకు జాబ్ మార్కెట్‌లో సరికొత్త కొలువులు ఉన్నాయని, హెచ్ఆర్,ఫైనాన్స్ ,మార్కెటింగ్ వంటి సంప్రదాయ విభాగాలతోపాటు కన్సల్టింగ్,డేటా అనలిస్ట్,డేటా మేనేజర్స్,స్ట్రాటజీ మేనేజర్స్ వంటి ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. అంతేకాకుండాఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మేనేజ్‌మెంట్ విభాగంలోనూ కొత్త ఉద్యోగాలుఅందుబాటులోకి వస్తున్నాయని, విద్యార్థు లు వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. అదేవిధంగాప్రభుత్వ రంగం లో, బ్యాంకులతోపాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలకు సంబంధించిన విభాగాల్లోనూ ఆఫీసర్స్‌మేనేజర్స్‌వంటికొలువుల్లోచేరే అవకాశ ముందిఅన్నారు. ఎంబీఏవిద్యార్థులు ఇండస్ట్రీపరిణా మాలపైఅవగా హన పెంచుకుంటూ ఉండాలని ఆయనఅన్నారు. ఈకార్యక్రమంలో షైక్షావలి, స్పెషలిస్ట్‌ఐబీ ఆపరేషన్స్ నూరభాష షైక్ ఆపేరేషన్స్ మేనేజర్,బీఎన్పీ పరిబాస్,విభాగాధిపతి డాక్టర్ గీతా దేవి,కో-ఆర్డినేటర్ వెంకటరావులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఖండిస్తున్నాం

## - రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు- ఆర్.జే.వెంకటేష్ ఆధ్వర్యంలో ఒకపూట భోజన వసతి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అంగన్‌వాడీ సిబ్బందిపై రాష్ట్ర ప్రభుత్వ అవలంబిస్తున్న నిరంకుశ విధా నాలను ఖండిస్తున్నామని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే వెంకటేష్ పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ శనివారం దీక్ష శిబిరంలో మదనపల్లె టిడిపి ఇన్‌ఛార్జ్ దొమ్మలపాటి రమేష్ సూచనల మేరకు టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమానికి టిడిపి రాజం పేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు,రాజంపేట పార్లమెంట్ బిసి సెల్ అధ్య క్షులు పి.సురేంద్ర యాదవ్,మార్పూరి సుధాకర్ నాయుడు,మాజీసర్పంచ్‌బద్దెల రాజన్న, ముస్లిం మైనారిటీ నాయకులు అన్వర్ బాషా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా సమ్మెలో వున్న అంగన్‌వాడీ సిబ్బందికి మధ్యాహ్నం భోజనం స్వయంగా వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూఅంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం-2 జారీ చేయడాన్ని ఖండించారు. అంగ న్వాడీలకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని గత 26 రోజులుగాశాంతి యుతంగాజరుగుతున్న అంగన్వాడీలను ఎస్మా చట్ట పరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేదించడం అ ప్రజాస్వామిక మన్నారు. టిడిపి,జనసేన ప్రభు త్వం ఏర్పడిన వెంటనే అంగన్ వాడీలకు తగిన విధంగా న్యాయం చేస్తామని ప్రక టించారు. న్యాయ బద్ధ



మైనసమ్మెనునిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలనుకోవడం అవివే కమన్నారు. ఇదే వైఖరి కొనసాగితేజరిగే పరిణా మాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా సీనియర్ నాయకులుమర్పూరి సుధా కర్‌నాయుడు అంగన్ వాడీ సిబ్బంది ఖర్చులకు రూ.రెండువేలు నగదు అందించారు. సమ్మె ముగిసే వరకుతాము అండగా వుంటామని హామీ ఇచ్చారు.



# నూతన పెన్షన్‌తో అవ్వ తాతల ముఖాల్లో ఆనందం

## - ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో వైయస్సార్ పెన్షన్ ఉత్సవాల్లో భాగంగా శనివారం నూతనంగా పెంచిన పెన్షన్లను స్థానిక ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అవ్వ తాతల, వితంతు, ఒంటరి మహిళ తదితర పింఛన్ లు 2000 రూపాయల నుండి 3000 రూపాయలు వరకు పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. నూతనంగా పెంచిన పెన్షన్లతో అవ్వ తాతల ముఖాల్లో సంతోషం చూడడమే జగనన్న ధ్యేయమన్నారు. చంద్ర బాబు నాయుడు ప్రభుత్వ హయాంలో కొత్త పెన్షన్ రావాలంటే జన్మభూమి కమిటీలు ఎవరికి చెబితే వారికే వచ్చేమన్నారు. జన్మభూమి కమిటీలు కేవలం తెలుగుదేశం వారికే పెన్షన్లు ఇస్తున్నారే తప్ప కొత్తవారికి ఇచ్చే పరిస్థితి లేదన్నారు. చంద్రబాబుహయాంలోపెన్షన్ తీసుకో వాలంటే రోజులు తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేది అన్నారు. కానీ జగనన్న ముఖ్య మంత్రి అయ్యాక వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి పెన్షన్లను నేరుగా లబ్ధిదారుల ఇంటికే ఇవ్వడంజరుగుతుందన్నారు. చంద్రబాబు నాయుడు 600 అబద్ధపు హామీలను చెప్పి ఏ ఒక్కటి నెరవేర్చ లేద న్నారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని చంద్రబాబు ఎగనామం పెట్టాడన్నారు. కావున ప్రజలు చంద్రబాబు నాయుడు ఎన్ని జిమ్మిక్కులు చేసినను, ఎవరితో పొత్తులు పెట్టుకున్నను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మండల ఉపాధ్యక్షులు సీఎం భాష చిన్న రాజశేఖర్ జేఏసీమండల కన్వీనర్ రమణారెడ్డి రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఎంపీడీవో పద్మనాభరావు కో ఆప్షన్ నెంబర్ అల్లా పూర్మిల్ల పంచాయతీ ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవికుమార్ సర్పంచులు ఎంపీటీసీలు సంబంధిత అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేతనాలకై ఆర్టీపీపీ ఉద్యోగుల ధర్నా



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆర్టీపీపీ పనిచేస్తున్న ఉద్యోగులకు డిసెంబర్ నెల వేతనాలు ఈ రోజుకు కూడా ఉద్యోగుల ఖాతాలకు జమ చేయక పోవడంతో ఆర్టీపీపీ పవర్ మెయిన్ గేటు వద్ద శనివారం ఉదయం 9 నుండి 10 వరకు గంట పాటు ఆర్టీపీపీ లోని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యములో ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సంఘాల నాయకులు మాట్లాడుతూ వరుస పండుగలు ఉన్నాయని, మరి ముఖ్యముగా తెలుగువారి ప్రధాన పండుగ సంక్రాంతివస్తోందనివేతనాలు అందకపోవడముతో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు తీవ్ర నిరాశ చెందుతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేసారు. అలాగే లీవ్ ఎం క్యాష్ మెంట్ కు సంబ ంధించి ఇన్కమ్ టాక్స్ ఉద్యోగుల వేతనాల్లో రికవరీ చేశారని, ఇంతవరకు ఎన్ క్యాష్ మెంట్ అమౌంట్‌ఏమాత్రమూ ఉద్యోగు లకు ఇవ్వలేదని అన్నారు . గత నాలుగుసంవత్సరాలు గా ఒకటో తేదీన వేతనాలు అన్నది లేదని ఎప్పుడు ఇస్తారో కూడాతెలియని అయోమయ పరిస్థితి ఉందన్నారు. యజమాన్యముచిత్త శుద్ధితో ప్రయ త్నిస్తే వేతనాలు సకాలంలోఇవ్వడంపెద్ద సమస్య కాదని,ఉన్నతా ధికారులనిర్లక్ష్యంతోవేతనాలు ఆల స్యం అవుతున్నా యన్నారు. ఎక్కడ వేతనాలు ఎప్పు డు ఇస్తారో కూడా తెలియనిపరిస్థితిఉందని ఆవేదన వ్యక్తము చేసారు. ప్రతి నెల ఒకటో తేదీ వేతనాలు చెలించేం దుకు ప్రథమప్రాధాన్యతగా తీసు కోవాలని యాజమాన్యాని కోరారు. సోమవరం నుండి ఉద్య మాన్నిఉద్ధృతముచేస్తామని నాయకులూ హెచ్చరిం చారు. ఈధర్నాలోనాయ కుల్లోవి. సుబ్బిరెడ్డి, తులసినాథ్ రెడ్డి ,రమణయ్య, వీరారెడ్డి,వెంకట స్వామి,వెంకట రామిరెడ్డి , వెంకట రమణ,ఖాజా, నరేంద్రరెడ్డి,రామకృష్ణ రెడ్డి గంగాధర్ , మనోహర్ ,హరి ఓబుల్ రెడ్డి , జగదీష్ రెడ్డి లు ఉన్నారు.

## ముస్లింల అభ్యున్నతే ముస్లిం ఐక్యవేదిక ప్రధాన లక్ష్యం




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** విద్య,ఉపాధి రాజకీయ చైతన్యంసేవాకార్యక్రమాలు అజెండాగా నేటి నుండే ముస్లిం ఐక్యవేదిక బస్సుయాత్ర చేపడుతున్నట్లు రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ ఖలీల్ ప్రకటించారు.శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రంగనాధ్ మిశ్రా,సచార్ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం ముస్లిం లు విద్య,ఉపాధి రంగాల్లో వెనుక బడి వున్నారని గుర్తు చేశారు. దీనిపై గడిచిన పది ఏళ్లుగా ప్రభుత్వాలు ఆ నివేదికలని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేశాయన్నారు.వీటిపై ముస్లిం ఐక్య వేదికను స్థాపించి బలోపేతం చేయడానికి బస్సు యాత్రను తొలుత రాయలసీమ మరియు ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రవ్యాప్తంగానిర్వహించడం జరుగు తుందని వెల్లడించారు.ఆదివారం ప్రారంభమయ్యే బస్సు యాత్ర చిత్తూరు బస్టాండ్ నుంచి బెంగళూరు బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించిన అనంతరం బెంగళూరు బస్టాండులో సమావేశం జరుగుతుం దని చెప్పారు.అనంతరం జాయింట్ సెక్రటరీ సయ్యద్ నూర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ముస్లింల విద్య,ఉపాధి, వైద్యంతోపాటు రాజకీయ అవకాశాలు కోసం పని చేస్తోందన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనాబా ధమాషా ప్రకారం 15 ఎమ్మెల్యే సీట్లు,4 ఎంపీ సీట్లు ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో అబ్దుల్ అజీజ్,జనరల్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం,జాయింట్ సెక్రెటరీ సయ్యద్ నూర్,స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నజీర్ బాషా,అన్నమయ్య జిల్లా సలహాదారు ఫయాజ్ బాషాలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో సత్కారం అందుకున్న చదువుల బాబు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 5,6,7 తేదీల్లో ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో శ్రీ రాజరాజ నరేంద్రులవారి పట్టాభిషేక సహ సాబ్ది ఉత్సవాల సందర్భంగా రాజమహేంద్ర వరంలో గైట్ కళాశాల ప్రాంగణంలో నిర్వహి స్తున్న అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో వక్తగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డి.కె.చదువులబాబు పాల్గొన్నారు. ఆదికవి శ్రీ నన్నయ వేదిక పై నేటి పిల్లలు, తల్లిదండ్రుల సమస్యలు, పిల్లలను తీర్చి దిద్దడంలో సాహిత్యం పాత్ర అనే అంశంపై ఆయన మాట్లాడారు. అనంతరం కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలు చొక్కాపు వెంకటరమణ, పత్తిపాక మోహన్ చదువుల బాబును సత్కరించారు.

## గ్రూప్స్ పరీక్షలు రాసే విద్యార్థులకు...ఉచిత మెంటల్ ఎబిలిటీ స్టడీ మెటీరియల్

– టిడిపి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం

**రాయచోటి, మేజర్ న్యూస్:** గ్రూప్స్ పరీక్షలకు సిద్ధం అవుతున్న పేద, బడుగు, బలహీన వర్గాలతో పాటు ప్రతి ఒక్క విద్యార్థి, నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపయోగపడేలా సామాజిక మాధ్య మాల ద్వారా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉచిత మెంటల్‌ఎబిలిటీ స్టడీ మెటీరియల్ అంద చేస్తాంమని టిడిపి రాజంపేట పార్లమెంటు అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం అన్నారు.శనివారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమాట్లాడుతూపేస్ బుక్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్ వేదికగా ప్రతి రోజు కొత్త తరహా ప్రశ్నలతో విద్యార్థి అరచేతిలో గ్రూప్స్ మెటీరియల్ నేటి నుండి పరీక్షలు పూర్తి అయ్యే వరకు ప్రతిరోజు యాభై సమాధానాలతో కూడిన ప్రశ్నాపత్రాన్ని అపార అనుభవం కలిగిన నిష్ణాతులైన వారిచె తయారుచేసిమెటీరియల్‌కొనలేనిపేద విద్యార్థులకు అందజేస్తామని చెప్పారు. నావంతు ఓ ప్రయ త్నంగా నిరుద్యోగ యువతీ, యువకులతో పాటు ప్రతి ఒక్క విద్యార్థికి ఉపయోగపడేలా ఇలాంటి ఒక క్రొత్త కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థులకు ఎల్లవేళలా అండగా నిలుస్తానని ఆయన చెప్పారు.



తయారుచేసిన గ్రూప్స్ ప్రశ్న పత్రాన్ని చూపిస్తున్న దృశ్యం

## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం డైరీ క్యాలెండర్ గోడ పత్రం ఆవిష్కరణ

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట లోని ప్రభుత్వ బాలికల పాఠశాల నందు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆపస్ సంస్థ క్యాలెండర్ డైరీ మరియు గోడపత్రం తో కూడిన క్యాలెండర్ను ఆప సంస్థ జిల్లా అధ్యక్షులు నరసింహులు సారు మరియు పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు విజయలక్ష్మి చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మరియు నంద్యాల జిల్లా అధ్యక్షులు పోతుకుంట రమేష్




నాయుడుమాట్లాడుతూదేశ స్థాయిలో ఉపాధ్యాయులు లెక్చరర్స్ మరియు ప్రొఫెసర్ సమస్యల పైన జాతీయ విలువలకు కట్టుబడి పోరాడుతున్న ఏకైక సంస్థ (ఏ బి ఆర్ యస్‌యం) సంస్థనిదాని అను బంధంగానే వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో పని చేస్తున్నటువంటి సంస్థ లో భాగంగా మన ఆంధ్ర ప్రదేశ్లో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘంపేరుతో పని చేస్తున్నజాతీయ భావాలుజాతీయ విలువలతో కూడిన సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యా యుల పాత్ర అందరికంటే ముఖ్య మని అటువంటి ఉపాధ్యాయుల్లో విలువ లను పెంపొందించడానికి ఈ సంస్థ పని చేస్తున్నదని అటువంటి సంస్థలో ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు అందరూ కూడా చేరి దేశ ఉన్నతి స్థాయికి ఎదగడానికి తమ వంతు పాత్ర పోషించాలని ఈ సందర్భంగా వారుకోరారుకార్యక్రమంలో పాం శాల ఉపాధ్యా యులు రమణ సారు రమణయ్యఆపస్‌నాయకులు మధు సారుసుబ్బరాయుడు ఇతర ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అంగానవాడి ఉద్యోగులపై ఎస్మా దారుణ చర్య

కమలాపురం ప్రజానాయకుడు సత్య సాయినాథ్ శర్మ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం..

**కమలాపురం మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా హక్కుల సాధనకోసం పోరాటం చేస్తున్న అంగనవాడి ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా అమలు చేయడం దారుణ చర్య అని తెలుగు నాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు.కమలాపురంలోశనివారం మధ్యా హ్నం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ అంగనావాడి ఉద్యోగుల కంటే వెయ్యి రూపాయల ఎక్కువ వేతనం ఇస్తామని ఎన్నికలు ముందు ఇచ్చిన హామీని అమలు చేయమని అంగనావాడి ఉద్యోగులు 26 రోజులుగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంహేయకరమైనచర్యగా ఆయన పేర్కొ న్నారు. గ్రామాల్లో కనీస వేతనానికి పని చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులపై ఎస్మా అమలు చేయడం రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమన్నారు. లక్షలాదిమంది మహిళలు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు కూడాలేకపోవడంవిచారకరమన్నారు. ముఖ్య మంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోమని అంగన్వాడీ ఉద్యోగులు కోరితే ఎస్మా ప్రయోగిస్తారా అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇటువంటి నిరంకుశ నియంతృత్వ విధానాలతో హక్కులను కాలరాసి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడం తగదన్నారు. ఎస్మా ప్రయోగించినంత మాత్రాన రాష్ట్ర ప్రభుత్వం విజయం సాధించినట్టు కాదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల ఉద్యమం మరింత తీవ్రతరం దాల్చకముందే ప్రభుత్వం వారి డిమాండ్లు తీర్చాలన్నారు. ఎస్మా ప్రయోగించి ఉద్యమం ఆపలేరన్నారు. అంగనవాడి ఉద్యోగులకు మద్దతుగా ఆందోళన చేయడానికి తాము కూడా సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు



## సోంపల్లిలో అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని సోంపల్లి గ్రామంలో శనివారం ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ అంగరంగ వైభవంగా ఊరేగింపుగా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అయోధ్య రామ క్షేత్ర ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ అయోధ్యలో నూతనంగా నిర్మించినశ్రీరామమందిరంప్రతిష్టఉత్సవాలుఈనెల 22న నిర్వహించనున్నారు. ఆంజనేయస్వామిఆలయంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు, శ్రీరాముడి ఫొటోలు, ఆహ్వాన పత్రికలను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఈ నేపథ్యంలో సోంపల్లి చెందిన అయోధ్య శ్రీరామ మందిర ఉత్సవ కమిటీ సభ్యులు ఇంటింటికీ వెళ్లి శ్రీరాముడి ఫొటో, అక్షింతలు ఇంటింటికి వెళ్లి కమిటీ సభ్యులు అందించారు. ప్రతి ఇంట ఈనెల 22వ తేదీన ఇంటి ముందు 5 దీపాలువెలిగించిరామ కీర్తనలు ఆలపించాలని తెలియజేశారు. నగేష్, ప్రవీ ణ్,శివ,గణేష్,రామాంజనేయులు,రాయపురామచంద్ర,గోడ్డావులపెద్ద రెడ్డిప్ప, చేన్నక్రిష్ణ,జిరెడ్డిశేఖర, వై రామూర్తి భజన బృందాలు, తదితరులు పాల్గొన్నారు.

## ల్యాక్మి సెలూన్ ప్రారంభం





**కడప మేజర్ న్యూస్ :** కడప నగరం చిన్న చౌక్ బైపాస్ రోడ్డు నందు ల్యాక్మి సెలూన్ ను ఏ.నారాయణరెడ్డి, శ్రీగౌరీ లు ప్రారంభించారు.ఈ ప్రారంభో త్సవానికి అతిధులుగా కమలా పురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే రఘురాం రెడ్డి,బద్వేల్ ఎంఎల్ఏ సుధా, నగర మేయర్ సురేష్ బాబు, సికే దిన్నె జెడ్పిటిసి సభ్యులు నరేన్ రెడ్డి లు హాజరయ్యారు వీరిని ల్యాక్మిసెలూన్‌అధినేతలు ఘన ంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మా ల్యాక్మి సెలూన్ లో పెడిక్యూ, మెడిక్యూర్, బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్స్, స్పా, హెయిర్ కలర్, యూని సెక్స్, మొదలగు మా సెలూన్ బ్యూటిషన్ చేయబడునున్నారు. పెళ్లికూతురులకు మేకప్ చేయడం మా ప్రత్యేకత, అనుభవజ్ఞులైన టెక్నీషియన్స్ చే బ్యూటిషన్ చేయబడునున్నారు. కడప నగర ప్రజలు మా సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రారంభోత్సవం సందర్భంగా బ్యూటిషన్ సెలూన్ లపై 30 శాతం డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లక్ష్మీనారాయణ రెడ్డి, చంద్రారెడ్డి, ఏరియా మేనేజర్ ప్రసన్నకుమార్, ఓబుల్ రెడ్డి, హాసిని, సాయి, మల్లేశ్వరి, కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు మిత్రులు పాల్గొన్నారు.

## ఓ రసూల్‌కు అభినందనలు

**పులివెందుల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూరు భాషా సంఘం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం సందర్భంగా పులివెందుల వైకాపా నాయకులు అభి నందనలు తెలియజేశారు ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారంవిజయవాడ గొల్లపూడి బిసి భవన్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా సంఘం చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసిన ఓ రసూల్ సాహెబ్ ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ వరప్రసాద్ , రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి ,జే సి యస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్ వైఎస్సార్సీపీ నాయకులు సిద్దయ్య, డానియల్,కోఆప్షన్‌చంద్రమౌళి,గంగరాజు, భాష పాల్గొని భవిష్యత్ లో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆయనకి అభినందనలు తెలియజేశారు



## నేడు తోగటవీర క్షత్రియుల వనభోజన మహోత్సవం

- జయప్రదం చేయాలని తోగటవీర క్షత్రియ సంఘం పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నేడు అనగా (ఆదివారం) కురబలకోట మండలం,విశ్వం కళాశాల సమీపంలో గల మల్లయ్య కొండపై తోగటవీరక్షత్రియులవనభోజన మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తోగటవీర క్షత్రియ సంఘం నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం స్థానిక చౌడేశ్వరి దేవీ ఆలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించాల్సిన ఈ వనభోజన కార్యక్రమం, అప్పటి వాతావరణ పరిస్థితులు రీత్యా వాయిదా వేయడం జరిగిందన్నారు. శ్రీతొగట వీర క్షత్రియ సంఘం,శ్రీచౌడేశ్వరి దేవి యువజన సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వ ర్యంలో ఈ వన భోజన మహోత్సవం నిర్వ హిస్తున్నట్లు వారు తెలిపారు.ఇందులో భాగంగా పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అంద జేయడం జరుగుతుందన్నారు.అదేవిధంగా తొగటకుల అభివృద్ధికి చేపట్టాల్సిన విధివిధానాలపై చర్చించడం జరుగుతుందన్నారు.ఉదయం 9 గంటలకు చౌడేశ్వరి ఆలయం నుండి 3 వేల మందితో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం,ఈ వనభోజనాలకు విచ్చేసే వారి సౌకర్యార్థం బస్సులనుఏర్పాటుచేయడంజరిగింద న్నారు. ఈ వనభోజనాలకు తొగటవీర క్షత్రి యులు అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలనివారుపిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో చౌడేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పురామచంద్ర,మోడెం వెంకట రమణ, బొమ్మిశెట్టి కృష్ణమూర్తి, జి.ప్రభాకర్, ఆర్. లోకేష్,రామిశెట్టి రత్నమయ్య,గౌరవ ఉపాధ్య క్షులు పురాణం చంద్రశేఖర్,మోడెం సిద్దప్ప, కే.వి. నాగరాజ, నీలకంఠ, వెంకటేష్,శ్రీరామ్ చినబాబు,నార్నవరం వెంకటేష్ పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## జయహెూ బీసీ కార్యక్రమం విజయవంతం పై హర్షం...



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ చేపట్టిన జయహెూ బిసి కార్యక్రమం విజయ వంతంపై బి. కొత్తకోట మండల టిడిపి నాయ కులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం బి. కొత్త కోట నగర పంచాయతీ పరిధిలో టిడిపి నాయ కులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆదేశాలు జయహెూ బీసీ, రా కదలిరా, కార్యక్రమాలు యొక్క ప్రారం భోత్సవ సభలు విజయవంతమైనందున సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లి నియోజకవర్గ పోల్ కోఆర్డినేటర్, మాజీ సర్పంచ్ కుదుం శ్రీనివాసులు మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతు న్నారని, బీసీ లకు జరుగుతున్న అన్యాయాలను జయహెూ బీసీ సభ ద్వారా మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలియజేశారని తెలిపారు. ప్రభుత్వంచేస్తున్న అరచక పాల నను ప్రతిఒక్కరికీ తెలిసేలా తెలుగుదేశం పార్టీప్రతిష్టాత్మకంగా ప్రజల మం చిని కోరుతూ ప్రజలతో మమేకమై అరాచక పాలనకు స్వస్తి పలికేం దుకు, రా కదలి రా... అంటూ జిల్లాల వారీగా సమావేశాలు ఏర్పా టు చేయటం,బీసీ లకు జగన్ చేస్తున్న అన్యాయాన్ని జయహెూ బీసీ అనే కార్యక్రమం ద్వారా ప్రజ లను చైతన్యపరచటం జరుగుతుందని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో బి.కొత్తకోట టౌన్ కన్వీనర్ బంగారు వెంకటరమణ, క్లస్టర్ ఇంఛార్జి కనకంటి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, మాజీ మండల కన్వీనర్ దేరింగుల నారాయణ, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ మస్తాన్, మాజీ ఎంపీటీసీ సిద్ధప్ప నాయుడు, మాజీ జెడ్పీటీసీ ఈశ్వరప్ప, మాజీ ఉప సర్పంచ్ సమీవుల్లా, యూనిట్ ఇంఛార్జి గంజి మోహన, తెలుగు యువత అద్యక్షుడు రాజా చాకన, ఎస్సీ సెల్ అద్యక్షుడు సురేంద్ర, టిడిపి నాయకులు కుక్కల ప్రసాద్, దేవుడు నాగరాజు, శిల్పా అంజి, శీతివారిపల్లి రెడ్డెప్ప, మగ్గాల శివ, బాలాజీ, దినేష్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ తాతల ముఖాలలో చిరునవ్వు ప్రభుత్వ లక్ష్యం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం తన పాద యాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రూ.2 వేల రూపాయల సామాజిక పెన్షన్ను 3 వేల రూపాయలకు పెంచి, అవ్వా తాతల ఆనందమే లక్ష్యంగా జగనన్న పాలన సాగుతుంద న్నారు.ఈ రోజు మధ్యాహ్నం చిట్వేల్ మండలం జడ్పీ హైస్కూల్ ఆవరణలో జరిగిన పెన్షన్ల పెంపు మరియు నూతనంగా ముంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో రూ.3 వేల రూపాయలకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెంచారని, ఇది చారిత్రాత్మకమని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టబడి విడతల వారీగా పింఛను పెంచిన ఘనత సీఎం జన్మోహన్రెడ్డి గారికే దక్కుతుందన్నారు. సచివాలయాలు ద్వారా అర్హులకు పింఛన్లను పారదర్శకంగా మంజూరు చేస్తున్నారన్నారు. కేవలం పెన్షన్ల పంపిణీకి సుమారు 2000 కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి, ఎంపిపి చంద్ర, వైస్ ఎంపీపీ సుబ్రహ్మణ్యం రెడ్డి,వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరమణ,డైరెక్టర్ లింగం లక్ష్మీకర్, సర్పంచ్ లక్ష్మి,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, శివా రెడ్డి,కనకరాజు, నాగేశ్వర,పోతయ్య, సుబ్బరాయుడు, సుధాకర్ , తాసిల్దారు శిరీష, ఎంపీడీవోశివ రామి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

## పత్రికుల సంక్షేమం కోసం కృషి

పత్రా సంక్షేమ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పత్రగుల సంక్షేమ కోసం తన వంతు కృషి చేస్తానని నూతనంగా పత్రా సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన ముద్దనూరు మండలం ఆరవేటి పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణఅన్నారు. శనివారం పులివెందులలోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ నందు పట్ల కులస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులనుకార్యవర్గాన్నిఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లక్ష్మీనారాయణ లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ పత్రకుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం.కృషి చేస్తానన్నారు పత్రగుల అందులో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు నూతన కమిటీ విధివిధానాలను వారు వివరించారు రాష్ట్రంలో పత్రా కులస్తులకు ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారు పూలమాలతో సన్మానించి సత్కరించారు కార్యక్రమంలోరాష్ట్ర పత్రకుల కార్యవర్గ సభ్యుడు విజయ్ కుమార,మధు కుమార్. నాయుడు, వెంకముని శ్రీనివాసులు పత్రా కులస్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## నేటి నుండి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్ :** పెద్దమండ్యం మండలం లోని పాపేపల్లి గ్రామ పంచాయతీలో క్రాస్ వద్ద ఆదివారం నుండి వికసిత్ భారత్ కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని ఎంపీడీఓ శ్రీధర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో అమలు చేస్తున్న పథకాలు గూర్చి పథకాల వలన ఉపయోగాలు గ్రామ గ్రామాన తెలియ పరుచుటకు భారత ప్రభుత్వం ఈ కార్యక్రమం లో ప్రజలకు ఎంపీడీఓ శ్రీధర్ రావు ఆధ్వర్యంలో తెలియ చేయనున్నారు. జనవరి 7 నుండి మండలం లోని 17 గ్రామ పంచాయతీలలో 9 రోజుల పాటు ఈ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపీడీఓ విలేకరులక్కు తెలిపారు.

# నేడు ఖాజీపేటలో జరిగే కడప జిల్లా పట్రా సంక్షేమ సంఘం సమావేశంను విజయవంతం చేయండి

### రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్



మాట్లాడుతున్న పట్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్

**వేముల మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పట్రా సంక్షేమ సంఘం అధ్వర్యంలో నేడు అనగా ఆదివారం ఉదయం 9 గంటలకు కడప జిల్లా ఖాజీపేట లోని టి.టి.డి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేస్తున్న కడప జిల్లా పట్రా సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం ను ప్రతి ఒక పట్రా కులస్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ పట్రాసంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ శనివారం సాయంకాలం వేముల లో ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ పట్రా సంక్షేమ సంఘం రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ మాట్లాడుతూ నేడు ఆదివారం ఉదయం 9 గంటలకు కడప జిల్లా ఖాజీపేట లోని టి.టి.డి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేస్తున్న కడప జిల్లా పట్రా సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం ను ప్రతి ఒక్క పట్రా కులస్థులు పాల్గొని విజయవంతం చేయాలని ,ఈ సమావేశంను రాష్ట్ర అధ్యక్షులు పెద్ద పోతుల హనుమంతు రాయుడు,గౌరవ అధ్యక్షులు చిన్న ఆంజనేయులు, ఎక్సయిజ్ ఏ ఎస్పీ జల్లి రమేష్,కోశాధికారి రామ నాయుడు,రాష్ట్ర నాయకులు అధ్వర్యంలో సమావేశం జరుగుతుంది అని అన్నారు. ఈ సమావేశం లో ప్రజలు పెద్దల అభిప్రాయాలు తీసుకొని కడప జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేస్తాం అని తెలిపారు.జిల్లా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి,కోశాధికారి,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,జిల్లా సభ్యులను ఎన్నిక జరుగుతుంది అని అన్నారు.అలాగే జిల్లా నాయకుల సహ కారం తో సమావేశం నిర్వహించి సంఘం బలోపేతం కోసం తీసుకోవలసిన చర్యలు,అలాగే నియోజక వర్గం మండల స్థాయి కమిటీల నియామకం గురించి చర్చ జరుగుతుంది అని,అలాగే రాష్ట్ర జిల్లా కమిటీలకు దిశ నిర్దేశం ను పెద్దలు తెలియ జేస్తారు అని,రాబోయే కాలం లో సంఘం కోసం చేయవల్సిన కార్యక్రమలు అలాగే రాజకీయాల్లో సంఘం పాత్ర, రాబోయే రోజుల్లో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు , చట్ట సభల్లో ప్రాధాన్యం పైన చర్చించి తదుపరి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడం కోసం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం అని కావున ప్రతి ఒక్క పట్రా కులస్థులు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని అన్నారు.అలాగే అక్కడేమధ్యాహ్నం భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని . ఈ కార్యక్రమం లో సంఘం రాష్ట్ర నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,వివిధ జిల్లా ల అధ్యక్షులు,సంఘం నాయకులు కూడా పాల్గొంటారు అని అన్నారు.

# అట్లా బాలిరెడ్డి మృతికి రెడ్యం సోదరులు సంతాపం

### మా కుటుంబానికి అత్యంత ఆప్తుడు బాలిరెడ్డి మృతి అత్యంత బాధాకరం: రెడ్యం సోదరులు

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు మండలం, గుడిపాడు గ్రామానికి చెందిన మా మామ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు తుమ్మల సూర్యనారాయణ రెడ్డికి అత్యంత ఆప్తులు, మా కుటుంబ శ్రేయోభిలాషి అట్లా బాలిరెడ్డి(80)మంగళవారం రాత్రి మృతి చెందారు. బుధవారం అంత్యక్రియలు జరిగాయి. తెదేపా రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి, ఏపీ ఎస్ ఆర్ టి సి మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, తెదేపా సీనియర్ నేత కేసీ, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం శేఖర్ రెడ్డి, దువ్వూరు మండలం సింగల్ విండో మాజీ అధ్యక్షులు తుమ్మల మస్తాన్ రెడ్డి లు ఆ సమయంలో అందుబాటులో లేనందున రెడ్యం సోదరులు శనివారం బాలిరెడ్డి స్వగృహంలో వారి కుమారులు సిద్ధారెడ్డి, ప్రతాప్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. మమ్మల్ని ఆప్యాయంగా పలకరించ డమే కాకజీవితమంతా మా మామ కీర్తిశేషులు తుమ్మల సూర్యనారాయణ రెడ్డి కుటుంబంతో పాటు, మా కుటుంబాలతో అనుబంధం ఉన్న బాలి రెడ్డి మరణాన్ని తాము జీర్ణించుకోలేకపోతున్నామని, అటువంటి వ్యక్తి మరణించడం చాలా బాధాకరమని రెడ్యం ఆవేదన వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమం లో తెదేపా నేతలు అర్ల చెన్న కృష్ణ యాదవ్, అర్ల చెన్నయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# నిరవధిక దీక్షలను ప్రారంభించిన అంగన్వాడీలు

### ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం జగన్మోహన్ రెడ్డి దుర్మార్గానికి పరాకాష్ట - తక్షణమే జీవో నురద్దు చేయాలి - డిమాండ్స్ ను పరిష్కరించే వరకు సమ్మె



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం జగన్మోహన్ రెడ్డి దుర్మార్గానికి పరాకాష్టతక్షణమేజీవోను రద్దుచేయాలి, డిమాం డ్స్‌ను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె 26వ రోజుకు చేరుకుంది ఈ నేపథ్యంలో మైదుకూరు పట్టణంలో అంగన్వాడీలు నిరవధిక నిరాహార దీక్షలను ప్రారంభించారు. అంగన్వాడి కార్యకర్తలకు ప్రాజెక్ట్ నాయకురాలు భారతి చెన్నమ్మ పూలదండలు వేసి దీక్షలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలి అని ఏ కోశానా అనుకోవడం లేదని అందువలనే అనేకమార్లు భయపెట్టే ప్రయత్నాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని చర్చల పేరుతో ఓవైపు కాలయాపన చేస్తూ మరోవైపు విధులకు హాజరు కమ్మంటూ పలు రకాలుగా భయభ్రాంతులకు గురి చేస్తుందని వారు ఆరోపించారు,ఎస్మా చట్టాన్ని అంగన్వాడీల మీద ప్రయోగించడం దుర్మార్గమని వెంటనే ఎస్మా చట్టాన్ని ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు ఎస్మా చట్టం అమలుకు ఆగమేఘాల మీద జీవోను విడుదల చేసిన ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల కోసం జీవోలను ఎందుకు విడుదల చేయడం లేదని వారు విమర్శించారు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేవరకు సమ్మెను విరమింప చేసే ప్రసక్తే లేదని వారు తేల్చి చెప్పారు.మొదటి రోజు దీక్షల్లో కూర్చున్న వారు జి.లక్ష్మి లక్ష్మి.చెన్నకృష్ణమ్మ, చెన్నకేశవమ్మ, రామ తులసి మాబుచాన్ ఈశ్వరమ్మ. ధనలక్ష్మీ. వీరమ్మ.రజియా తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్లలోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు 26వ రోజున సమ్మె చేస్తుండగా, పింఛన్లు పంచే కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి, ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తిలు అంగన్వాడీల సమ్మె టెంటులోకి రావడం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు జిల్లాఉపాధ్యక్షుడుభైరవప్రసాదు మాట్లాడుతూరాష్ట్రంలో 26 రోజులుగా అంగన్వాడీ వర్కర్లు జీతాలు పెంచాలని సమ్మె చేస్తా ఉంటే ఏరోజైనాఎమ్మెల్సీగాఎమ్మెల్యేలుగా, డైరెక్టర్లుగా ఉన్నటువంటి వాళ్లు సమ్మె దగ్గరికి ఇంతవరకు రాలేదని వారన్నారు. ఓట్లకోసం ఏరోజైనా, ఎప్పుడైనా , అర్ధరాత్రి అయిన వస్తారన్నారు.26 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమస్యలు ఏంటి? పింఛన్ సౌకర్యం ఉందా లేదా ? రిటైర్మెంట్ బెనిఫిట్ ఉందా..? లేదా ? ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు వస్తున్నాయా రాలేదా? అడిగినటువంటి దాఖలే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ మీ సమస్యలను పరిష్కారమయ్యే దిశగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుక వెళతానని చెప్పి, అంగన్వాడీలు ఇచ్చిన వినతిపత్రం తీసుకోవడం జరిగింది.ఈకార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు చిన్నయ్య సిఐటియుజిల్లా కమిటీ సభ్యులు ఓబులాపురం విజయమ్మ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు మేరీ వినోద పోరుమామిళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు దస్తగిరిమ్మ విజయ లక్ష్మీదేవి రమాదేవిఅంగన్వాడిటీచర్లుఆయాలు పాల్గొన్నారు.

# నేడు ఉయ్యాలవాడ కాంస్య విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

### - ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి పిలుపు



విగ్రహం ఆవిష్కరణకు ఆహ్వానిస్తున్న దృశ్యం

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** నేడు జిల్లా అనంతపురం నగరంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణ కు ప్రతి రెడ్డి బిడ్డ హాజరై విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వైయస్సార్ కడప జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. నేడు 7వ తేదీన ఆదివారం అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వై యస్ ఆర్ కడప జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి,ఎపి రెడ్డి సంఘం రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లదిమ్ము వెంకటేశ్వర రెడ్డి లు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శనివారం మండల కేంద్రమైన దువ్వూరులో పలువురు రెడ్డి సోదరులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి లు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు,రెడ్డి కులస్తుల ముద్దుబిడ్డ, ఆంగ్లేయులను తరిమి కొట్టి, గడగడలాడించిన ఉయ్యాలవాడ నరసిం హారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్ర మాన్ని జిల్లా అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉద్యమ, పోరాటాలతో రెడ్డి కులస్తుల్లో స్ఫూర్తిని నింపిన ఏకైక నాయకుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కొనియాడారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఆయన త్యాగం ఎప్పటికీ మరువలేనిదన్నారు. ప్రజలంతా నరసిం హారెడ్డి అడుగు జాడల్లో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలంటూవారు పిలుపు నిచ్చారు. ముఖ్యంగా విగ్రహావిష్కరణతో పాటు రెడ్డి ఆత్మీయ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పల్లె నాగిరెడ్డి, కోట శివశంకర్ రెడ్డి, బి.రామగోపాల్ రెడ్డి, డి.సుబ్బారెడ్డి,బి. కిరణ్ కుమార్ రెడ్డి,అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బి.కొండారెడ్డి, నారుపల్లె లక్ష్మి నారాయణ రెడ్డి,వై.రవీంద్రారెడ్డి,యన్. రాజశేఖర్ రెడ్డి, తదితరులను కలిసి ఆహ్వానించినట్లు వారు తెలిపారు . కావున జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున రెడ్డి బంధువులు,రెడ్డి ఆత్మీయులు, రెడ్డి సంఘం సభ్యులు అందరూ ఉదయం 9 గంటల కల్లా అనంతపురం పట్టణానికి చేరుకోవాలని జగన్మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండలఏపీరెడ్డిసంఘం అధ్యక్షులు పార్థసారథిరెడ్డి, బొమ్ము లక్ష్మీ పుల్లారెడ్డి,అమ్మిరెడ్డి చిన్నఅంకిరెడ్డి, పోలక సుబ్బారెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నిరసన

### - ప్రధాన కార్యదర్శి బి.నాయబ్ రసూల్



నిరసన వ్యక్తం చేస్తున్న విద్యుత్ కార్మికులు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 6 తేదీ వచ్చినను జీతాలు ఇవ్వనందుకు, విద్యుత్ ఉద్యోగుల నిరసన కార్యక్రమం.మైదుకూరు డివిజన్లోని విద్యుత్ కార్మికులు ఇప్పటివరకు జీతాలు ఇవ్వనందున యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు,) ఆధ్వర్యంలో మైదుకూరు డివిజన్ దువ్వూరు సెక్షన్ నందు యాజమాన్యానికి వ్యతిరేకంగా నిరసన నిర్వహించినట్లు యూనియన్ డివిజన్ అధ్యక్షులు రామమోహన్, ప్రధాన కార్యదర్శి నాయబ్ రసూలు పేర్కొన్నారు. శనివారం నిరసన సందర్భంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ మైదుకూరు డివిజన్ అధ్యక్షులు రామ్మోహన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జీతాలు వేయకపోవడం శోచనీయంకార్మికులు ఉద్యోగులు అందరూ బ్యాంకుల యందు లోన్లుతీసుకొనిఈఎంఐ పెనాల్టీలు కట్టవలసి వస్తుందని తెలిపారు. యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బి. నాయబ్‌రసూల్‌మాట్లాడుతూయాజమాన్యం వెంటనే కార్మికులకు ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రేట్ జెఎల్ఎంలకు రావాల్సిన అలవెన్సు అన్ని చెల్లించి వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగాజిల్లాఅధ్యక్షులునాగసుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తారీఖున ఉద్యోగులకు, కార్మికులకు జీతాలు రాకపోతే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నాగమల్లయ్య ,మరియు సభ్యులు పాల్గొన్నారు.

# చింతకుంట వారికి కళ్యాణ వేడుకల్లో రెడ్యం సోదరులు



వధూ వరులకు పూల దండలు మార్పించి, శుభాకాంక్షలుతెలిపిన రెడ్యం సోదరులు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోనిదువ్వూరు మండలం, గుడిపాడు గ్రామానికి చెందిన శ్రీమతి చింతకుంట సంపూర్ణ మాకు అత్యంత ఆప్తులు చింతకుంట చిన్నరామ స్వామిల ఏకైక పుత్రుడు చి.వంశీ చి. ల.సౌ. సుబ్బలక్ష్మిల వివాహం శుక్రవారం వరుని స్వగృహం గుడిపాడు లోని కొత్త రామాలయం లో జరిగింది. కానీ విధి లేని పరిస్థితుల్లో హాజరుకాలేని తెదేపా రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, దువ్వూరు మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు తుమ్మల మస్తాన్ రెడ్డి లు శనివారం ఉదయంగుడిపాడు గ్రామంలోని వారి స్వగృహంలో వధూవరులకుపూలమాలలుతెప్పించి,వధూ వరుల తోపూలమాలలుమార్పించి అక్షింతలు చల్లి నూతన వధూవరులుకల కాలం చూడ ముచ్చటైన జంటగా ఉండాలని అక్షింతలు వేసి దీవెనలు అందించారు.

# కులాలు మధ్య చిచ్చు పెట్టడం జగన్ మోహన్ రెడ్డీకి మంచిది కాదు

జనసేన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ముక్రం చాన్



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** సీఎం జగన్మోహన్ రెడ్డీ తెలుగు దేశం జనసేనకి పెరుగుతున్న ప్రజా అభిమానం ఓర్వలేక కులాలు మధ్య చిచ్చు పెడుతున్నారు అని జనసేన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ ముక్రం చాన్ అన్నారు ఈ సందర్బంగా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో నియంత పాలనకు తెరలేపారని, రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్య మంత్రి మోయని అపకీర్తిని మూటగట్టుకున్నారని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేకుండా సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కులాల వారీగా విభజించి ఏడాది 5 ఒకసారి బటన్ నొక్కు తూ మరోపక్క అంతకు వదిరెట్లు పేద ప్రజల నుంచి దోచుకుంటున్నా రని విమర్శించారు. ఏపీ ప్రజల కలల రాజధాని అమరావతిని తొక్కేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రపంచంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలిచిపోయేలా తప్పుడు నిర్ణయాలు తీసుకున్నా రన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుం డడంతో మరో మారు అధికారంలోకి రావాలన్న అధికార దాహంతో ఎమ్మెల్యేలను మారుస్తున్నార ని. ఎక్కడి నుంచి ఎక్కడికి మార్చి పోటీ చేయించినా రాష్ట్ర ప్రజలు నమ్మరనే విషయాన్ని సీఎం గుర్తించుకోవాలన్నారు. సొంత పార్టీ ఎమ్మె ల్యేలు, నాయకులే సీఎం జగన్మోహన్రెడ్డిని మార్చేందుకు సిద్ధమయ్యారనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. అమరా వతిని రాజధానిగాచేసి విభజన హామీలతో నష్టపోయిన రాష్ట్ర ప్రజలకు అండగా ఉండాలని టీడీపీజనసేన కోరుకుని ప్రజా ఆమోదంతో కోట్లు వెచ్చించి చేస్తున్న అభివృద్ధిని తుంగలో తొక్కేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మిమ్మల్ని నమ్మి మోసపోయిన రాష్ట్ర ప్రజలు తమకు ఎవరు మంచి చేస్తారో తెలుసుకున్నారని, అందుకే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశం జనసేన పార్టీ ల ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకునేందుకు కంకణం కట్టుకున్నారని తెలియజేశారు. ఐటీ రంగం ఆర్థిక వ్యవస్థలకు మూలంగా మారుతుందని, ఐటీ రంగాన్ని స్థాపించి వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఆంధ్రప్రదేశ్ ని సర్వనాశనం చేశాడు అన్నారు నిరుద్యోగులను మోసగిం చారు అన్నారు అమరావతిని కూడా మరో హైదరాబాదుగా మార్చాలంటే అది తెలుగు దేశం జనసేన కూటమి కెసాధ్యమవుతుందని తెలియజేశారు. రాబోయే ఎన్నికల లో తెలుగు దేశం జనసేన పార్టీ లు అధికారం లోకి రాబోతున్నాయి అన్నారు.

# అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వ ఎస్మా ఉపసంహరించాలి

– రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఖండించండి – అంగన్వాడీలకు మద్దతు ఇవ్వాలని సిపిఎం పిలుపు



**మదనపల్లె మేజర్‌న్యూస్ :** అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో నెం–2 జారీ చేయడాన్ని సిపియం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ఖండించారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్మా జివోను తక్షణమే ఉపసంహరించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలనిడిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని గత 26 రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్వాడీలను ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషే దించడం అప్రజాస్వామికం అన్నారు. సమస్యలు పరిష్కరించ కుండా సమ్మె నిషేదిస్తూ, సమ్మె కాలానికి జీతాల్లో కోతవిధించడం దుర్మార్గం అన్నారు. న్యాయబద్ధమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలను కోవడం అవివేకం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మోడీ కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో ఉద్యమాన్ని అణిచివేయాలనిచేస్తున్నదని, ఇదే వైఖరికొనసాగితేజరిగేపరిణా మాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరిం చారు. అంగన్వాడీలపై నిర్బం ధించిన ఏ ప్రభుత్వము నిలబడలేదనీ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ నిరంకుశ చర్యనుకార్మికసంఘాలు,ప్రజా సంఘాలు,పార్టీలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని,అంగన్వాడీలకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

# చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని మహారాజ శ్యామల చండీహోమం

హాజరైన టిడిపి నాయకులు,కార్యకర్తలు – తెదేపా నేత కట్టా దొరస్వామి నాయుడు వెల్లడి





**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని,తద్వారా నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని తంబళ్లపల్లె నియోజకవర్గం తెదేపా కట్టా దొంస్వామి నాయుడు అధ్వర్యంలో మదనపల్లి పట్టణంలోని ఎన్.వి.ఆర్ కళ్యాణ మండపం నందు శ్రీదశమహావిద్య సమేత మహారాజ శ్యామల,చండీహోమం ఘనంగా ప్రారంభమైంది.మూడు రోజులుపాటు జరిగే ఈ హోమానికి తొలి రోజైన శనివారం రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు,రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, రాజంపేట పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు,టిడిపి నాయకులు ఆర్.జే వెంకటేష్,నాదెండ్ల విద్యాసాగర్,జోళపాలెం భవాని ప్రసాద్,నాగూర్ వలి,పఠాన్ ఖాదర్ ఖాన్,పూల మురళి,రాటకొండ మధుబాబు ,మార్పురి సుధాకర్ నాయుడు,కంచర్ల మల్లికార్జున నాయుడు ,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ,ప్రణయ్,శ్రీరాములు,బండి అమర, ప్రభాకర్,మోహన్ రెడ్డి,ఆలం వలి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కట్టా దొరస్వామి నాయుడు జరిపిస్తున్న మహారాజశ్యామల చండీ హోమం ఎంతో అద్భుతంగా జరుగుతోంద న్నారు.ఈ యాగం ద్వారా తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరుతుందన్నారు.అనంతరం కట్టా దొరస్వామి నాయుడు మాట్లాడుతూ తన అభిమాన నేత నారా చంద్రబాబునాయుడుని మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలన్నదేతనసంకల్పమన్నారు.మూడు రోజులు పాటు నిర్వహి ంచే ఈ హోమంతో పార్టీకి ఎంతో మంచి జరుగుతుందన్నారు.వేద పండితులు ఎంతో శాస్త్రోక్తంగా ఈ హోమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ హోమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మునిసిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన పారిశుద్ధ కార్మికులు..



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్** : రాజంపేట మునిసిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన పారిశుద్ధ కార్మికులు ఈ సందర్బంగా మాట్లాడుతూ తమ వేతనాలను సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పెంచాలని కార్మికుల డిమాండ్ చేశారు కనీస వేతనం 26 వేలకు పెంచాలని కార్మికుల డిమాండ్..చేశారు సిఐటియు ఆధ్వర్యంలో కార్యాలయాన్ని ముట్టడించిన పారిశుద్ధ కార్మికులను బయటికి ఈడ్చుకెల్లిన పోలీసులు..సి.ఐ.టి.యు నాయకుడు రవి ని అరెస్ట్ చేసి పట్టణపోలీస్ స్టేషన్ కు తరలించారు సిఐటియు నాయకులు పాల్గొన్నారు

# అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మాను ఖండిస్తున్నాం

– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం–2 జారీ చేయడాన్ని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా కమిటీ తరపునతీవ్రంగాఖండిస్తున్నామని తక్షణమే జివోనుఉపసంహరించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లాప్రధానకార్యదర్శిసాంబశివ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.26 రోజులుగా శాంతి యుతంగాజరుగుతున్న అంగన్‌వాడీలను ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేధించడం అప్రజాస్వామికమని ఆయన పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించకుండా సమ్మె నిషేధిస్తూ,సమ్మె కాలానికి జీతాల్లో కోత విధించడం దుర్మార్గమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మోడీ కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో ఉద్యమాన్నిఅణిచివేయాలని చూస్తున్నదని ఆగ్రహించారు.ఇదే వైఖరి కొనసాగితే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వ ఈ నిరంకుశ చర్యను కార్మిక సంఘాలు,ప్రజా సంఘాలు,పార్టీలు,ప్రజాతంత్ర వాదులు ఖండించవలసిందిగా సాంబశివ విజ్ఞప్తి చేశారు.సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు అండగా నిలబడవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పెన్షన్ పెంపుతో అవ్వాతాతలకు ముందస్తు సంక్రాంతి

– 22 వార్డు కౌన్సిలర్ ముబీనా సలీం కితాబు

**మదనపల్లె,మేజర్ న్యూస్** : వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.3 వేలకు పెంపుతో అవ్వాతాతలు ముందస్తు సంక్రాంతి వచ్చిందని మదనపల్లె మునిసిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ ముబీనా సలీం కితాబునిచ్చారు.ఈ సందర్భంగా శనివారం వార్డు పరిధిలోని పెంచిన పెన్షన్లతోపాటు నూతన పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ముబీనా సలీం మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కితాబునిచ్చారు.చెప్పిన మాట ప్రకారం రూ.3 వేలకు పెంచారన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా కొత్త పెన్షన్లను మంజూరు చేశారన్నారు.అదేవిధంగా నవరత్నాలు అనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.తెలుగుదేశం పార్టీ బూటకపు హామీలను చూసి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా మున్సిపల్ కార్మికులు సమ్మెకు దిగడంతో వార్డులో ముబీనా సలీం కూలీల ద్వారా పారిశుధ్య పనులను నిర్వహిస్తూ వార్డు ప్రజల శ్రేయస్సుకు కృషి చేస్తున్నారు.





సూర్య www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
ఆదివారం 7 జనవరి 2024

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన మహాఅద్భుతం అంటూ క్యాలెండర్ ఆవిష్కరణ

- రాచమల్లు రవి శంకర్ రెడ్డి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యువజన నాయకులు

- వైయస్ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా రాచమల్లు రవిశంకర్ రెడ్డి రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

- సంవత్సరం క్యాలెండర్‌ను రూపొందిస్తున్న విషయాన్ని పార్లమెంటు సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించి అభినందనలు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన మహాఅద్భుతం అంటూ వైసిపిపై ప్రత్యేక అభిమానాన్ని చాటుతూ క్యాలెండర్ ఆవిష్కరణరాచమల్లు రవి శంకర్ రెడ్డి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యువజన నాయకులువైయస్ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా రాచమల్లు రవిశంకర్ రెడ్డి రూపొందించిన 2024నూతనసంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సంవత్సరం క్యాలెండర్‌ను రూపొందిస్తున్న విషయాన్ని పార్లమెంటు సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించి అభినందనలు పార్లమెంటు సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి చేతుల మీదుగా పులివెందులలో రాచమల్లు రవిశంకర్ రెడ్డి రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వ ప్రతి ష్టాత్మక సంక్షేమ పథకాలు, చేపట్టిన పలు అభివృద్ధి పనులను క్యాలెండర్ లో పొందుపరచటం జరిగి ంది. ప్రభుత్వ పనితీరు కు ప్రతిబింబంగా 2024 క్యాలెండర్ ఆకర్షణీయంగా వుందని గౌరవ పార్లమెంటు సభ్యులు శ్రీ వై.ఎస్. అవినాష్ రెడ్డి రాచమల్లు రవిశంకర్ రెడ్డి ని అభినందించడం జరిగింది. దాదాపుగా గత 22 సంవత్సరాల నుండి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిమీద ప్రత్యేక అభిమానంతో వైసిపి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యువజన నాయకులు రాచమల్లు రవిశంకర్ రెడ్డి ప్రతి సంవత్సరం క్యాలెండర్‌నురూపొందిస్తున్నవిషయాన్ని పార్లమెంటు సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి గ ప్రత్యేకంగా ప్రస్తావించిఅభినందించడంజరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా,మండలస్థాయివైయస్సార్సీపి నాయకులు, రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ డైరెక్టర్ లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.



# అంగన్వాడీలపై అక్కసు ఎందుకు?

- ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** వేతనాలు పెంచాలంటూ సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలపై ఎస్మా చట్టం ప్రయోగిస్తూ ప్రభుత్వం వారిపై తన అక్కసును చూపిస్తోందని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలపై ఎస్మా ప్రయోగించడం పిచ్చుకపై బ్రహ్మాస్త్రం వేసేలా ఉందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాదయాత్ర సందర్భంగా తాను అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీల వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా వారి గోడు మాత్రం పట్టించుకోలేదన్నారు. ' నేను విన్నాను - నేను ఉన్నాను ' అని మహిళల సమస్యలపై స్పందించే ముఖ్యమంత్రి వారి సమస్యలను ఎస్ 'అమ్మ' అని విని పరిష్కరించకుండా 'ఎస్మా' ప్రయోగిస్తూ వారిపై దాడి చేయడం అన్యాయమన్నారు. అంగన్వాడి కార్యకర్తలు ఐసిడిఎస్ ప్రాజెక్టులో భాగంగా పనిచేస్తున్నారన్నారు. అసలు ఐసిడిఎస్ పరిధిలో పనిచేసే అంగన్వాడి కార్యకర్తలు ఎస్మా చట్టం కింద ఎలా వస్తారని ఆయన ప్రశ్నించారు. ఉద్యోగుల పరిధి, వారి సమస్యలపై కనీస అవగాహన లేని ప్రభుత్వంలో మనం పరిపాలించబడడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా ఎస్మా చట్టాన్ని ఎత్తివేసి వారి డిమాండ్లను, సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

# నేడు వేమన సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** స్థానిక టి.బి.రోడ్డు లోని అనిబిసెంట్ పురపాలక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న జిల్లా గ్రంథాలయంలో వేమన సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆదివారం 6,7,8 తరగతులకు పద్యపఠన, 9,10 తరగతులకు చిత్రలేఖన, ఇంటర్మీడియట్ విద్యార్థులకు వ్యాసరచన, డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్టు సమితి అధ్యక్షులు మురికూటి సూర్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. విజేతలకు జనవరి 19 వేమన జయంతి రోజు బహుమతులు అందజేస్తామన్నారు. కళాశాల, పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు.

# 12వ రోజు సమ్మెలో భాగంగా మున్సిపల్ ఆఫీస్ ముట్టడి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న12వ రోజు సమ్మెలో భాగంగా శనివారం మున్సిపల్ ఆఫీస్ వద్ద బైఠాయించి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి కుందవరం సాల్మన్, పట్టణ అధ్యక్షులు చంటి మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగ కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కార్మికుల వేతనాలు పెంపుకు నిధులు లేవని బుకాయించడం తగదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని, సమాన పనికి-సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన ఆప్కాస్ రద్దు చేయాలని, క్యాబ్ డ్రైవర్లకు 18500 జీతం ఇవ్వాలని, కరోనా సమయంలో తీసుకున్న కార్మికులకు వేతనాలు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలని, జీతంలో సగం పింఛన్ ఇవ్వాలనిడిమాండ్ చేశారు.కార్మికులకు ఎన్నికల ముందు, తర్వాత మాట ఇచ్చిన ముఖ్యమంత్రి నేడు మాట తప్పి హామీలను తుంగలో తొక్కారని, మున్సిపాలిటీలో జనాభా పెరుగుతున్నా, పౌర సేవలు పెరుగుతున్నా, ఇటు కార్మికులను, అటు పౌరులను పన్నులు, భారాల పెంపుపై ఆదేశాలిస్తున్న కేంద్రం, మోడీ కార్మికుల వేతనాలు పెంపు విషయంలో మౌనం వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వంతో కుమ్మక్కు అవుతున్నదని, ప్రభుత్వం ఒకవైపు కార్మిక సంఘాలతో చర్చలు జరు పుతూ, మరోవైపు నిర్బంధానికి పాల్పడుతు, అరెస్టులకు పూనుకుంటు, పోటీ కార్మికులతో రెచ్చ గొట్టే చర్యలకు పూనుకోవడం దుర్మార్గమైన చర్య అని వివరించారు. కార్మిక ఆందోళనలతో పరిస్థితి మరింత జటిలమవు తున్నదని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి మౌనం వీడి, ప్రత్యక్షంగా జోక్యం చేసుకోని కార్మిక



డిమాండ్లను అంగీకరించి సమ్మె పరిష్కరించాలని లేనిపక్షంలో కార్మికులు చేస్తున్న సమ్మె, ఆందోళనలకు ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు మద్దతు పలకాలని, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, కోశాధికారి రాఘవ, సహాయ కార్యదర్శులు వై.మోహన్, ఉపాధ్యక్షులు గుర్రమ్మ,రమాదేవి, ప్రమిళమ్మ, నీతమ్మ, అన్నపూర్ణ, శాంతి, లంక రవి తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత నిత్యాన్న పదానకి విరాళం



**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రములో శనివారంశాశ్వత నిత్యాన్నదాన పథకానికి వేంపల్లి వాస్తవ్యులు కీ.శే.నేతిగురుమూర్తి జ్ఞాపకార్థం వీరి ధర్మపత్ని మునెమ్మ కుటుంబ సభ్యులు 50,116రూపాయలు విరాళం అందజేశారు. దర్శనానికి వచ్చిన భక్తులనుండి మరో 70,000 లతో కలిపి మొత్తం 1,20,000 రూపాయలు వచ్చింది. వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, వేద ఆశీర్వచనం అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు



# నారసింహా... నమో నమః

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** శ్రీమహావిష్ణువుల వారి అవతారాలలో ఒకటైన నరసింహ స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా శనివారం స్వామి వారి ఆలయాలలో విశేష పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి సమేత నరసింహ స్వామి, పట్టణంలోని సినీ హబ్ సమీపంలోని లక్ష్మీ సమేత నృసింహస్వామి, వైఎంఆర్ కాలనీ శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థాన సము దాయంలోని అవధూత దత్త పీఠం వారి సుదర్శన లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాలలో స్వామి వారికి విశేషంగా పంచామృత అభిషేకము అలంకరణ, అర్చన హారతులు నిర్వహించారు. పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అండర్ 14 హాకీ జాతీయ జట్టుకు ఎంపికైన శ్రీ విద్యాధరి విద్యార్థిని



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల శ్రీ విద్యాధరి స్కూల్లో 9వ తరగతి చదువుచున్న చిన్నారి శాంకరి మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ నగరం లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 2023 డిసెంబర్ 31వ తేదీ నుండి 2024 జనవరి 3వతేదీ వరకు జరిగిన అంతర్ రాష్ట్రీయ అండర్ 14 బాలికల హాకీ టోర్నమెంట్ లో మన ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక కావడం జరిగింది. ఈ అమ్మాయి తండ్రి రవికాంత్ హోమ్ గార్డుగాపనిచేస్తున్నారు. తల్లి ఛాయా గృహిణి.ఈవిజయంపట్లస్కూల్ సి.ఈ.ఓ. డి. భానుప్రకాశ్, కరెస్పాం డెంట్ పి. నాగరాజు, ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్‌ఉపాధ్యాయబృందంఆఅమ్మాయికితమ అభినందనలు తెలియచేసారు.

# పదవ తరగతి మూల్యాంకన విధుల పారితోషికం తక్షణం చెల్లించాలి

-లేకపోతే రాబోయే మూల్యాంకన విధులను బహిష్కరిస్తాం -యుటిఎఫ్ కడప జిల్లా శాఖ హెచ్చరిక

**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** గత సంవత్సరం ఏప్రిల్ మాసంలో జరిగిన 10వ తరగతి మూల్యాంకన విధుల పారితోషికాన్ని తక్షణమే ఉపాధ్యాయులకు చెల్లించాలని లేనిపక్షంలో 2024లో జరిగే పరీక్షల మూల్యాంకన విధులను బహిష్కరిస్తామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు హెచ్చరించారు. శనివారం సాయంత్రం కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం లో డీఈఓ వై. రాఘవరెడ్డి ని కలిసి తక్షణం మూల్యాంకన విధుల పారితోషికాన్ని పూర్తిస్థాయిలో చెల్లించాలని వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ గత సంవత్సరం 10వ తరగతి మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో పారితోషికాన్ని చెల్లించకుండా అర కొర చెల్లింపులు చేశారన్నారు. జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యా యులు వ్యయ ప్రయాసలకోర్చి మూల్యాంకన కేంద్రంలో విధులు నిర్వహిస్తే, ఉపాధ్యాయులకు టిఎ , డిఎ లు కూడా చెల్లించకపోవడం దుర్మార్గ మన్నారు. విద్యార్థుల నుండి వసూలు చేసిన పరీక్షల ఫీజులను సైతం ప్రభుత్వం పరీక్షల నిర్వహణకు సజావుగా ఖర్చు చేయకపోవడం తగదన్నారు. పరీక్షల విధుల పారితోషికానికికూడాఉపాధ్యా యులు ఎదురు చూడాల్సి రావడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా



ప్రభుత్వం స్పందించి తక్షణమే మూల్యాంకన విధులునిర్వహించినఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో పారితోషికాన్ని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 2024 ఏప్రిల్ లో జరగబోయే పదవ తరగతి మూల్యాంకల విధుల బహిష్కరణకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు.



# మన రాష్ట్రాన్ని సైకోపాల నుండి కాపాడుకుందాం

## నాలుగన్నరేళ్ల వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలకాలి

**పులివెందుల మేజర్ న్యూస్ :** మన రాష్ట్రాన్ని ఈ సైకో పాలన నుంచి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కదలి రావాలి అనీ పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆక్కులు గారి విజయకుమార్ రెడ్డి భాస్కర్ లు అన్నారు.అవినీతి అరాచక పాలనను తుదముట్టించడం మనందరి బాధ్యత అన్నారు. సందర్భంగా శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూరా కదలి రా కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యపరచాలి వారన్నారు. దీని ద్వారా సైకో జగన్ రాష్ట్ర ప్రజలను ఎలా లూటీ చేశాడో వివరించాలి అన్నారు.కులాల పేరుతో జగన్ రెడ్డి ప్రజలకు విడగొట్టి మళ్లీ సీఎం కుర్చీ ఎక్కాలని చూస్తున్నాడు అన్నారు.మన అక్కచెల్లెమ్మలకు మానప్రాణాలకు ఈ ప్రభుత్వంలో భద్రత లేకుండా పోయింది వారు విమర్శించారు.ఈ ప్రభుత్వంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు దగాపడ్డారు అన్నారు.ప్రభుత్వ, ప్రైవేటు భూములు అనే తేడా లేకుండా పిల్ల సైకోలు కబ్జాలు చేస్తున్నా రూ అన్నారు.రాష్ట్రంలో లాఅండ్ ఆర్డర్ గాడితప్పింది అనేదీన్ని సెట్ రైట్ చేయాలంటే బాబుసీఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పిలుస్తోంది రా.కదలిరాఅంటూ వారు పిలుపుఇచ్చారు.ఈ నెల 29 వరకు మొత్తం 22 పార్లమెంట్ స్థానాల్లో చంద్రబాబు బహిరంగ సభలు నిర్వహించనున్నారు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనేమహాశక్తి18 ఏళ్ల పైబడిన మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు.తల్లికి వందనం' కింద ఇంట్లో చదువుకునే పిల్లలు అందరికి ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఇద్దరు పిల్లలు ఉంటే రూ.30 వేలు. దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.యువగళం: నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3 వేలు, 20 లక్షల ఉద్యోగాలు. **అన్నదాత:** రైతన్నలకు పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ.20 వేలు ఇంటింటికీ నీరు ప్రతి ఇంటికి శుద్ధి తాగునీరు, ట్యాప్ కనెక్షన్‌పూర్ టు రిచ్ పేదల ఆదాయం ఐదేళ్లలో రెట్టింపు చేసి సంపన్నులను చేయడం7బీసీ రక్షణ చట్టం వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై దాడులు పెరిగాయి. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బీసీ రక్షణ చట్టం తెచ్చి అండగా తెలుగుదేశం ప్రభుత్వంనిలవడం జరుగుతుందన్నారు.ఈ పథకాల ద్వారా ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.లక్షన్నర లబ్ది జరుగుతుంది అన్నారు.5 ఏళ్లకు ఒక్కో కుటుంబానికి మొత్తం రూ. 6 లక్షల లబ్ధి కలుగుతుందన్నారు.వైకాపా పాలనలో బీసీలకు జరిగిన అన్యాయంపై వారిలో చైతన్యం కల్పించేందుకే టీడీపీ 'జయహో బీసీ'తో ప్రజల ముందుకు వచ్చింది అన్నారు.బీసీలు బలహీనులు కాదు బలవంతులనే నినాదమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అన్నారు.లక్షల మందిని నాయకులుగా తయారు చేసిన పార్టీ తెలుగు దేశం పార్టీ అన్నారు.బీసీలకు రాజ్యాధికారాన్ని ఇచ్చిన పార్టీ తెలుగుదేశం. వైసీపీ పాలనలో దాదాపు 52.5% ఉన్న బీసీలు , మైనారిటీలు నిర్లక్ష్యానికి గురవుతున్నారు అన్నారు.వైఎస్సార్సీపీ హయాంలో 26 మందికి పైగా బీసీలు హత్యకు గురైయ్యారు అని650 మంది నాయకులపై తప్పుడు కేసులు పెట్టారు వారన్నారు. రాష్ట్రంలో 43 మందికి పైగా ముస్లిం మైనార్టీలపై దాడులు జరిగాయి అనిబీసీలకు ఇచ్చి న వాగ్దానాలలో బీసీ కమీషన్, సబ్ ప్లాన్, నామినేటెడ్ పోస్టులలో 50 శాతం ,అన్ని కులాలకు కార్పొరేషన్లు, బీసీ ఉప వర్గీకరణ, ఐదేళ్లలో వెనుకబడిన తరగతులకు రూ. 75,000 కోట్లు ఖర్చు చేయడం వంటివి ఉన్నాయన్నారు. బీసీ కమిషన్, బీసీ ఉప వర్గీకరణలో ఎలాంటి పురోగతి లేదు లేదన్నారు.గత 3 సంవత్సరాలలో, 56 కార్పొరేషన్లకు కేవలం 132 కోట్లు రూపాయలు కేటాయించారు.బీసీలు చేస్తామని ప్రకటించిన మొత్తంలో 1% కూడా లేదు అన్నారు. సంక్షేమ పథకాల కోసం ఏపీలో బీసీ సబ్ ప్లాన్ నుంచి దాదాపు రూ. 34,000 కోట్లు మళ్లించారు అన్నారు.నామినేటెడ్ పదవులు ఎక్కువ శాతం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికే కేటాయించారు అన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు ప్రాధాన్యత లేదువైఎస్ఆర్సీపీలో రెడ్లకు తప్ప మరే సామాజికవర్గానికి ప్రాధాన్యత లేదు అన్నారు.బీసీలు, మైనార్టీలకు ఇచ్చిన అసైన్డ్ భూములను స్థానిక వైఎస్సార్సీపీ రాజకీయ నాయకులు ఆక్రమిస్తున్నారు అన్నారు. వక్ఫ్ బోర్డుకు చెందిన 30 వేల ఎకరాల భూమిని కబ్జా చేశారు కబ్జా చేసిన భూమి విలువ దాదాపు రూ. 40,000 నుంచి రూ. 50,000 కోట్లు ఉంటుంది అన్నారు.సంక్షేమ పాఠశాలలో చదువుతున్న వందలాది మంది బీసీ విద్యార్థులు నాలుగేళ్లుగా అస్వస్థతకు గురవుతున్నా , ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నీరు, ఆహారం కలుషితం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అన్నారు.మెజారిటీ బీసీ హొటళ్లు రద్దీగా ఉండడంతో పాటు తగిన వసతులు లేవు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంక్షేమ హాస్టళ్లు విద్యార్థులతో కిక్కిరిసిపోయి ప్రైవేట్ భవనాల్లో ఉండాల్సి వస్తోంది అన్నారు.టిడిపి ప్రభుత్వం ఆంధ్రాలో బిసి, మైనారిటీల సంక్షేమం వైపు అడుగులు వేసింది, కమ్యూనిటీల వారీగా సంక్షేమ కార్పొరేషన్లను ఏర్పాటు చేసిందికొన్ని పథకాలు తీసుకుని వచ్చిందిరుణాల ద్వారా జీవనోపాధికి మద్దతు ఇచ్చింది. నైపుణ్యాభివృద్ధి, జాబ్ మేళాలువంటికార్యక్రమాలు చేపట్టింది.టీడీపీ హయాంలో బీసీలకు స్వయం ఉపాధి రుణాలు, చేతివృత్తులకు ఆదరణ పథకంకింద90శాతంరాయితీపై పరికరాలు అందజేసింది ఘనత చంద్రబాబుది అన్నారు. ఉదాహరణకు బీసీ కార్పొరేషన్ పరిధిలో 41,629 మందికిపైగా ఆదరణ పథకం కింద పరికరాలు అందజేయడం జరిగింది అన్నారు.వైసీపీ అధికారంలోకి రాగానే 34 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లను 24 శాతానికి చేసింది. బీసీలకు ఏం చేశారని బీసీ సాధికార యాత్ర చేపడతారు అనీ ప్రశ్నించారు?పేదలు ఆర్థికంగా చితికిపోయేపరిస్థితి వచ్చింది కరెంట్ చార్జీలు విచ్చలవిడిగా పెంచారు అన్నారు.చెత్త మీద పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్‌రాష్ట్రంలో నలుగురు రెడ్లు మాత్రమేబాగుపడ్డారుఅన్నారు.పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి తప్ప ఎవరూ బాగుపడలేదు అన్నారు.జగన్ సినిమా అయిపోయింది గెలిచేఅవకాశంకూడాలేదుఅనివారుజోషం చెప్పారు. పంచాయతీరాజ్‌వ్యవస్థనిర్వీర్యంచేసిన జగన్ రెడ్డిగ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అని గాంధీజీ అన్నారు. వాటిని బలోపేతం చేయడానికి తెలుగుదేశం పార్టీ మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను తీసుకొచ్చింది. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పంచాయతీరాజ్‌వ్యవస్థలనునిర్వీర్యంచేశారు అన్నారు. రాష్ట్రంలోసర్పంచ్‌లుఆత్మహత్యచేసుకునేపరిస్థితి నెలకొంది అన్నారు.ఆర్థిక సంఘం నిధులను పక్కదారి పట్టించి స్వాహా చేసిన ఘనుడు ఈ సైకో రెడ్డి అని విమర్శించారు.గ్రామాల్లో సీసీ రోడ్లు లేవు, వేసిన వాటికి బిల్లులు ఇవ్వలేని పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఉందన్నారు.కీలకమైన పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రక్షాళన చేసే బాధ్యతను తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది వారన్నారు.

రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం మంగంపేట కడప, చెన్నై ప్రధాన రహదారిలో హ్యాపీడేస్ హెూటల్ సమీపంలో మంగంపేట సచివాలయం బైపాస్ దారిలో రోడ్డు దాటుతుండగా అకస్మాత్తుగా యాక్సిడెంట్ జరగడంతో గుర్తుతెలియని వ్యక్తి అక్కడికి అక్కడే క్షణాలలో మృతి చెందాడు.అక్కడ స్థానికులు హుటాహుటిన పోలీసులకు సమాచారం అందించారు.ఆ వ్యక్తి వివరాలు ఎవరనేది తెలియాల్సి ఉంది.





# ఎమ్మెల్యే వ్యాఖ్యలు వక్రీకరించడం సరికాదు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే వ్యాఖ్యలు వక్రీకరించడం సరికాదని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కి తగదని 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఇసుక పై అక్రమంగా డబ్బులు చేసే విషయంలో మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి గురించి ప్రస్తావిస్తే రాఘవరెడ్డి ని లాగడం మాజీ ఎమ్మెల్యే కు తగదన్నారు. కామనూరులో ఇసుక పై అక్రమంగా డబ్బులు వసూలు చేసే విషయంలో ఎమ్మెల్యేరాచమల్లుశివప్రసాద్ రెడ్డి వరదరాజులరెడ్డి గురించి ప్రస్తావిస్తే ఆయన మాత్రం తన సోదరుడు రాఘవరెడ్డినిదుర్భాషలాడారనిచెప్పడం సమంజసం కాదన్నారు. రాఘవరెడ్డి, ఆయన కుమారుడు చాలా మంచి వారని తెలిపారు. ఎమ్మెల్యే రాచమల్లు పుల్లరి డబ్బు గురించి మాట్లాడలేదని, ఆ డబ్బు మీరు వాడుకలేదనేది వాస్తవమని, కానీ అసలుఇసుక పై మీరు డబ్బులు వసూలు చేయడం సరికాదనే ఎమ్మెల్యే తెలిపారని, ప్రజా ప్రతినిధిగా ఎమ్మెల్యేప్రజలకుఇబ్బంది కలిగితేనే స్పందించారని వివరించారు. తాను మాజీ ఎమ్మెల్యే వద్ద వున్నానని, ప్రస్తుతం ఎమ్మెల్యే రాచమల్లు వద్ద వున్నారని, ఇరువురు తనకు బంధువులే అని, సత్సంబంధాలు వున్నాయని, రాచమల్లు కుటుంబం విద్య, ఆస్తి విషయంలో వరదరాజులరెడ్డి కన్నా పై స్థాయి వారని,ఎమ్మెల్యే పూర్వీకులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలోస్థిరపడ్డారని,ఆక్రమంలోకొంత, దాన ధర్మాలు చేసి కొంతమేర వారి ఆస్తి తగ్గిందని వివరించారు. గతంలో వరదరాజులరెడ్డి తనకు ఒక సమయంలో సహాయం చేశారని, అలాగే ఎమ్మెల్యే ఎందరికో సహాయం చేశారని తెలిపారు. తాము వైసీపీ హయాంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి తెలిపి ప్రజలను ఓట్లడుగుతామని స్పష్టం చేశారు.

# ఎస్మా ప్రయోగించడం సమంజసమా?



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** తహసిల్దార్ కార్యాలయం వద్ద 26వ రోజు శనివారం అంగన్వాడీల రిలేదీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ 26 రోజుల నుంచి అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించకపోగా ఎస్మా చట్టం తీసుకువచ్చి అంగన్వాడీలను చిన్నచూపు చూడడం బాధాకర మన్నారు. రాష్ట్రంలో మహిళలు సంతోషంగా ఉంటేనే పరిపాలన కూడా సజీవుగా సాగుతుందని వారు అన్నారు. కన్నీరు పెట్టుకుంటే ప్రభుత్వాలు భస్మం అయిపోతాయన్నారు. ఇప్పటికే మినిస్టర్లు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పార్టీ వదిలిట్టి పారిపోతున్నా పరిస్థితి అర్థం కాకపోవడం బాధాకర మన్నారు. అంగన్వాడీలు జీతాలు సరిపడడం లేదని, కుటుంబాలను పోషించుకోవాలంటే భారంగా ఉందఉందని, సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారము 26వేల వేతనాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కావాలని ఆందోళన చేస్తుంటే వారినిఅణిచివేయాలను కోవడంఎంతవరకు సమం జసం అన్నారు. ఎస్మా చట్టమే కాదు తమ ప్రాణా లు తీసిన కూడా తమ జీతాలు పెంచుకోకుండా సమ్మె విరమించేది లేదని హెచ్చరించారు.ఈ దీక్షలకు మద్దతుగా అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి నాగలక్ష్మి రాజి సునీత పద్మ కృష్ణవేణి నిర్మల విజయ గురుదేవి శివమ్మ అర్బన్ సెంటర్లు అంగన్వాడీలు సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్ ఆటో యూనియన్ కార్యదర్శి శేఖర్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** పట్టణ పరిధి నందు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు వివరించి వారికి అవగాహన కల్పించాలని శనివారం మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ ఆయన ఆఫీస్ నందు స్వయం సహాయక సంఘాల ఆర్పీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కమిషనర్ కోరారు. ఈ సమావేశంలోమెప్మా సిఓ వసంత్ రెడ్డి, ఆర్పీలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# కొనసాగుతున్న చల్లా రాజగోపాల్ యాదవ్ అన్నదానం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర బీసీ నాయకులు ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. శనివారం సందర్భంగా స్థానిక కొత్రపాడు రోడ్డు లోని పాత బస్టాండ్ వద్ద కేసరి, పులగం, పల్లీల చట్నీ, పచ్చిపులుసు, దాదాపు800మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ప్రొద్దుటూరు పట్టణానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం ఎందరో ప్రజలు వస్తుంటా రని, వారిలో ఏ ఒక్కరూ ఆకలితో వుండరాదని, అందులో పేదవారికి తన ద్వారా ఆకలి తీర్చాలని ప్రతి శనివారం, పౌర్ణమి రోజు అన్నదానం నిర్వహిస్తున్నానని వివరించారు.భవిష్యత్తులోకూడాఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలోచల్లా రవిశంకర్ యాదవ్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, సీతంపల్లి రమణ, బంగి శివ, ఈశ్వర్ రెడ్డి, ఏసు నాథ్ రెడ్డి, గంగాధర్ యాదవ్, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులురామయ్యగౌడ్, రామకృష్ణ గౌడ్, సోమాపురం చక్రవర్తి పాల్గొన్నారు.

